జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :284 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 19 జూన్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## పోలీస్ ఆంక్షలు బేఖాతర్ చేసిన జగన్



2లో

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి




2లో

# నా ఫోన్ ట్యాపింగ్ నిజం

విచారణకు ఎక్కడికైనా వస్తా

జగన్, కెసిఆర్ బంధంతో రక్త సంబంధం మటాష్

మీడియాతో పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల



2లో



# పాదయాత్రపై రూపొందించిన బుక్ అందచేత

## హోంమంత్రి అమిత్‌షాతో లోకేశ్ భేటీ

### ఎపి అభివృద్ధిపై పలు విషయాలు వెల్లడి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.. 25 నిమిషాలకు పైగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలతో పాటు.. తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను అమిత్‌షాకు వివరించారు నారా లోకేష్.. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని.. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.. ఇక, అంతకుముందు, భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాను. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరాను. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పగా, ఉపరాష్ట్రపతి ధన్కర్ గారు స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని వివరించాను.



# సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

### పోలీసుల తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

### కరికె కుంటయ్య కుటుంబానికి పరామర్శ

**రాజన్న సిరిసిల్ల:** కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారాయని పోలీసుల తీరు మారాయని సిరిసిల్ల శాసనసభ్యుడు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆత్మహత్యకు పాల్పడిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకుడు కరికె కుంటయ్య మృతదేహానికి నివాళులు అర్పించి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోనే మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు వస్తే వారిపైనే కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. కరికవేణి కుంటయ్య తమ పార్టీ కార్యకర్త అని, ఈ నెల 16న హైదరాబాద్‌లో తనను ఎసిబి అధికారులు పిలిచినప్పుడు ఆయన హైదరాబాద్ వచ్చి తనకు ధైర్యం చెప్పాడని తెలిపారు. ఆరోజు రాత్రికల్లా ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమైందో గాని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో మంచి వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచించానని అన్నారు. విషం తాగిన కుంటయ్య కిడ్నీలు ఫెయిలయ్యాయని, దురదృష్టవశాత్తు మంచి కార్యకర్తను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. లోపల తుఫాన్ వంటి బాధలను దాచుకుని ప్రజల కోసం పనిచేసిన కుంటయ్య తనకు అన్యాయం జరుగుతోందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే అతనిపైనే కేసు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదన్నారు.



2లో

## గన్ పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి

# హల్‌చల్

### బారికేడ్లు విసిరి..పోలీసులపై దురుసు ప్రవర్తన

### అంబటిని ఘాటుగా హెచ్చరించిన పోలీసులు



## విద్యారంగంలో అనేక మార్పులు




న్యూఢిల్లీ: విద్యారంగంలో అనేక మార్పులు తీసుకుని వస్తున్నామని, సంస్కరణలతో ప్రతి ఒక్కరికీ విద్యను అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాప్రమాణాల మెరుగుదలకు 9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి, 'వన్ క్లాస్ - వన్ టీచర్' విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకొస్తున్నట్టు లోకేశ్ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి వివరించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా ప్రమాణాల మెరుగుదలకు చేపడుతున్న సంస్కరణలను కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. 'లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాం. ఇందులో భాగంగా ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం అని వివరించారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 లీప్ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం. 700 యూపీ స్కూళ్లను హైస్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేశాం. అకడమిక్, ఇన్ ఫ్రాస్టక్చర్ ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తున్నాం. ఎలాంటి రాజకీయం జోక్యం లేకుండా టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చి సీనియారిటీ ప్రాతిపదికన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను విజయవంతంగా పూర్తిచేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 125 ఆటిజం స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం.

# ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయింది

**పల్నాడు:** ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని వైకాపా అధినేత జగన్ విమర్శించారు. అందుకు నిదర్శనం నాగమల్లేశ్వరావు ఘటనే అన్నారు. రెంటపాళ్ల నా పర్యటన అందుకు కారణం అన్నారు జగన్.. జిల్లా పర్యటనలో రెంటపాళ్ళ వెళ్లిన వైసీపీ అధినేత వైఎస్ జగన్న.. ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.. ఇక, నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యపై వివరిస్తూ.. రెంటపాళ్లలో నాగమల్లేశ్వరావు వైసీపీ నాయకుడు.. గ్రామ ఉప సర్పంచ్.. పోలింగ్ రోజునుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేశారు. వారికి అనుకూలంగా వున్నవారికి పోస్టింగ్ ఇప్పించుకున్నారు.. 2024 జూన్ లో కౌంటింగ్ రోజున తప్పుడు ఆరోపణలు చేసి నాగమల్లేశ్వరావు ను స్టేషన్ కు తీసుకెళ్ళారు.. ఫలితాలు వచ్చాక నాగమల్లేశ్వరావును ఊర్లోకి రావడానికి వీల్లేదని సీఐ రాజేష్ చెప్పారు.. కాల్చి చంపుతామని బెదిరించారు.. జూన్ 5 వరకూ స్టేషన్ లో ఉంచి అవమానించారు, బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగమల్లేశ్వరావు గుంటూరులో ఉన్న సోదరుడు ఇంటికి వెళ్లాడు.. అక్కడనుంచి తండ్రి వెంకటేశ్వర్లుకు ఫోన్ చేశాడు.. తనను పోలీసులు ఏ విధంగా వేధించింది చెప్పారని వెల్లడించారు వైఎస్ జగన్.. తన కొడుకును కాపాడుకునేందుకు కొడుకును ఆసుపత్రిలో చేర్పించారు.. నాగమల్లేశ్వరావుకు భార్య, కూతురు ఉంది. ఇప్పుడు వారికి ఏం సమాధానం చెబుతారు చంద్రబాబు అంటూ సీఎంను నిలదీశారు.. కులప్రస్తావన తీసుకొచ్చి ఒకమనిషి చావుకునకారణమయ్యారు.. ఏడాదిగా కుటుంబం విషాదంలో ఉంది.. నాగమల్లేశ్వరావు ఇంటిపై రాళ్లతో దాడి చేసిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారు..? నాగమల్లేశ్వరావు తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు.. పెదనెమలిపురికి చెందిన లక్ష్మీనారాయణ ప్రాణాలకోసం ఆసుపత్రిలో కొట్టుమిట్టాడు తున్నాడు.. సీఐ, ఎస్సై లక్ష్మీనారాయణ ను స్టేషన్ కు పిలిచి వేధించారని మండిపడ్డారు జగన్.. రెండు నెలల తర్వాత డీఎస్పీ పిలిపించారు.. మీరు చట్టం కాపాడడానికి ఉన్నారా? లేదా? అని నిదీశారు.. కమ్మ పుటుక పుట్టావా అని అవమానించారు.. దీంతో, లక్ష్మీనారాయణ పురుగుమందుతాగి సూసైడ్ వీడియో తీసుకున్నారు.. తన చావుకు ఎవరు కారణమో అంతా చెప్పేశాడు.. నాగమల్లేశ్వరావు విషయంలో, లక్ష్మీనారాయణ విషయంలో చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? కమ్మవారు మా పార్టీలో ఉండకూడదా? అని ప్రశ్నించారు.. వ్యతిరేకంగా మాట్లాడితే వెంటాడి వేధించి చివరకుబప్రాణాలు తీసుకునేలా చెస్తారు.. ఏం పాపం చేశారని వారి ప్రాణాలు బలితీసుకున్నారు చంద్రబాబు అంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు ..

> **రాష్ట్రంలో ఇప్పుడు రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది**
>
> **రెంటపాళ్లలో నాగమల్లేశ్వర రావు కుటుంబానికి పరామర్శ**
>
> **ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై జగన్ ఘాటు విమర్శలు**

## సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు. ఃరాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీశ్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## బనకచర్లతో వచ్చే నష్టమేమిటో

**హైదరాబాద్**: బనకచర్లతో తెలంగాణకు జరిగే అన్యాయమేంటో చెప్పమంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దగ్గర సమాధానం లేదని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. డైవర్షన్ రాజకీయాల కోసం ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'భాజపా భరోసా కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాలను స్వీకరించాం. అనేక మంది దివ్యాంగులు వచ్చి తమ సమస్యలు తెలిపారు. వారికి ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. ప్రతి ఫ్లలెలో కాంగ్రెస్ ఇమేజ్ భూస్థాపితం అయింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సగం కాంగ్రెస్.. సగం భారాస. కేసీఆర్ డైరెక్షన్‌లో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు ఆయన చేస్తున్న పని పవర్ పాయింట్ ప్రజంటేషన్. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నాటకాలాడుతున్నారు. భాజపాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నన్ను సిట్ పిలవలేదు. మహేశ్‌కుమార్ గౌడ్ ఫోన్ ఎందుకు ట్యాపింగ్ చేశారో అర్థం కావడం లేదని అర్వింద్ వ్యాఖ్యానించారు.

## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

న్యూఢిల్లీ: ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి.

ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక,

ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

**హైదరాబాద్:** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్దాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని



గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

## నా ఫోన్ ట్యాపింగ్ నిజం

**విశాఖపట్టణం:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది పచ్చి నిజమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తన ఫోన్‌తో పాటు భర్త, దగ్గర వాళ్ల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. విశాఖపట్నం విమానాశ్రయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.'ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధరించారు. ఆనాడు ట్యాపింగ్ జరిగిన నా ఆడియో ఒకటి నాకే వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తా. తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది. ఫోన్ ట్యాపింగ్.. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఆ ఇద్దరు కలిసి వేసిన స్కెచ్.

÷కేసీఆర్ కోసం జగన్ నన్ను తొక్కి పెట్టాలని చూశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలిస్తే మీరు ఏం చేశారు అని నన్ను అడగొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితులు వేరు. అప్పుడు జగన్, కేసీఆర్ చేసినవి అరాచకాలు. వీరి అరాచకాలతో పోలిస్తే ఫోన్ ట్యాపింగ్ చిన్నది. నేను జగన్‌కు తోడబుట్టిన చె÷-లలెల్ని. ఆ విషయం మరిచి నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదు అని కుట్ర చేశారు. నా భవిష్యత్తును పాతిపెట్టాలని ఎన్నో చేశారు. నాకు మద్దతు పలికిన వాళ్లను బెదిరించారు. రాజకీయంగా నా వాళ్లు రానివ్వకుండా చేశారు. నేను తెలంగాణలో పార్టీ పెట్టడంలో జగన్‌కు ఏ సంబంధం లేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కి పెట్టాలని చూశారు. నా చుట్టూ పరిస్థితులను కష్టతరం చేశారు. నా ప్రతి పోరాటానికి అడ్డుపడ్డారు.' అని షర్మిల అన్నారు.

# మావోలకు మరో ఎదురుదెబ్బ

వరంగల్: ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా



అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల

ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు. ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

## పోలీస్ ఆంక్షలు బేఖాతర్ చేసిన జగన్

పల్నాడు: మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. జగన్ పర్యటనలో అపశృతి చోటు చేసుకుని ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందగా.. ఇప్పుడు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు నిర్దారించారు. మృతుడు సత్తెనపల్లి కి చెందిన జయవర్ధన్ రెడ్డిగా గుర్తించారు. జయవర్ధన్ రెడ్డి సత్తెనపల్లిలో ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. అయితే క్లాక్ టవర్ వద్ద జగన్ రెడ్డి రాకతో ఒత్తిడి పెరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న జయవర్ధన్ ఊపిరి ఆడక కిందపోయాడు. జగన్ కాన్వాయ్ వెళ్లాక వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గుర్తించి తోటి కార్యకర్తలు అతడిని ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. కాగా.. బుధవారం ఉదయం ఏటూకూరులో సింగయ్య అనే వృద్ధుడిని వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ ఢీకొట్టింది. దీంతో అతడు మృతిచెందాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు భారీ కాన్వాయ్‌తో జగన్ బయలుదేరగా.. ఏటుకూరు బైపాస్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడు సింగయ్యను జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సింగయ్య మృతి చెందాడు. అయితే వృద్ధుడిని ఢీకొన్న తర్వాత కూడా జగన్, వైసీపీ నేతలు పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. నిబంధనలకు విరుద్ధంగా వందలాది వాహనాలతో బలప్రదర్శన చేస్తూ జగన్ రెంటపాళ్ల వస్తుండగా.. ఇప్పటికి ఇద్దరు వ్యక్తులు మరణించారు. జగన్ తాడేపల్లి నుంచి సత్తెనపల్లి చేరుకుని రెంటపాళ్లకు వెళ్లకముందే ఇద్దరు చనిపోయిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జగన్ పర్యటనలో వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వందలాది వాహనాలతో, వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి చావులకు కారణం అవడంపై సత్తెనపల్లితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ప్రజలు జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గన్ పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి హల్‌చల్

పల్నాడు: మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. రోడ్డుపై అడ్డంగా ఉన్న బారికేడ్‌లను విసిరిపడేశారు. అంతేకాకుండా, అడ్డుకోబోయిన పోలీసులపై కూడా దౌర్జన్యంగా ప్రవర్తించారు. దీంతో డీఎస్పీ నాగేశ్వరరావు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తాట తీస్తామని హెచ్చరించారు. పిచ్చి వేశాలు వేస్తే అరెస్ట్ చేస్తామన్నారు. బారికేడ్‌లు తొలగింపుపై మండిపడిన డీఎస్పీ అంబటిపై చర్యలు తీసుకుంటామన్నారు.

వైసీపీ అధినేత జగన్ పల్నాడు పర్యటనలో ఆందోళనకర పరిస్థితులు కనిపించాయి. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేశారు. అంతేకాకుండా, ఆర్టీసీ బస్సుపై దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి అంబటి హల్‌చల్ చేశారు. బారికేడ్లను ఎత్తివేసి వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి ర్యాలీ చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు.

మాజీ మంత్రి, అతని సోదరుడు మురళి కలిసి రోడ్డుపై అడ్డంగా పెట్టి ఉన్న బారికేడ్‌లు విసిరిపడేశారు. వీరిని అడ్డుకోబోయిన పోలీసులపై అంబటి రాంబాబు దౌర్జన్యంగా ప్రవర్తించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా ఏకంగా పోలీసులకే అంబటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆపై అంబటి సోదరులు బారికేడ్‌లు తొలగించి వైసీపీ కార్యకర్తలను ముందుకు పంపించారు. కాగా.. జగన్ రెడ్డి పల్నాడు పర్యటన మొత్తం అరాచకాలు, దౌర్జన్యాలతో ముందుకు సాగుతోంది. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేసి అతడిని నెట్టివేయగా.. మరోవైపు ఆర్టీసీ బస్సుపై జెండా కర్రలతో దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి హల్‌చల్ చేశారు. బారికేడ్లను తోసివేసి.. ఆంక్షలు విధించిన పోలీసులపై దౌర్జన్యం చేస్తూ వైసీపీ కేడర్‌ను సత్తెనపల్లి వైపు వెళ్లేలా వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి భారీ ర్యాలీగా రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. జగన్ పల్నాడులోకి ప్రవేశించాక.. ఆయనతో పాటు వచ్చిన కార్యకర్తలు, కేడర్ వాహనాలను పల్నాడు వద్ద బార్డర్‌లో బారికేడ్లు పెట్టి నిలిపివేశారు. అదే రోడ్డులో వస్తున్న అంబటి రాంబాబు, అతని సోదరుడు అంబటి మురళి.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిద్దరినీ పంపిస్తామని పోలీసులు చెప్పినప్పటికీ బారికేడ్లను స్థానిక నేతలతో కలిసి సోదరులు ఇద్దరు బారికేడ్లను లాగిపడేస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావుకు పోలీసుల అంతు తేలుస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినోత్సవంలో కూడా పట్టాభిపురం సీఐపై కూడా అంబటి రాంబాబు ఇదే విధంగా దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. పోలీసుల పట్ల అంబటి రాంబాబు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## గోదావరి వృథా జలాలను వాడుకోవాల్సిందే

**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించేందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. కేసీఆర్ గోదావరి నీళ్లు

సముద్రంలో వృథాగా పోకుండా వాడుకలోకి తేవాలని మాత్రమే అన్నాడు. కానీ, నదుల అనుసంధానం అంశానికి ఎప్పుడూ ఓకే చెప్పలేదు అని ఆమె వివరణ ఇచ్చారు. ఏపీ కోసం చంద్రబాబు పోరాటం చేస్తున్నారని చెబుతున్నారు. అలా అయితే మన సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న లాలూచీ ఏమిటి? అని ప్రశ్నించారు. నల్లమల టైగర్ అంటూ కాదు, పని చేసి చూపించండి 'రేవంత్ రెడ్డి నల్లమల టైగర్ అంటూ చెప్పుకుంటున్నారు. అది నిజమే అయితే బొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి. లేదంటే, మీరు కేవలం పేపర్ పులి అని ప్రజలకు తేటతెల్లం అవుతుంది,' అంటూ సెటైర్లు వేశారు. 'ఢిల్లీకి హాఫ్ సెంచరీ కొడుతున్నారు కానీ బీసీల కోసం అడగడంలేదు. బీసీ బిల్లు గురించి మోదీని అడగాలి,' అని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయం హక్కులు లభించేలా కేంద్రం వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, జులై 17న రైలు రోకో నిర్వహిస్తామని ప్రకటించారు. ఢిల్లీకి వెళుతున్న సీఎం.. బీసీ బిల్లు పట్టుకుని తిరిగి హైదరాబాద్‌కు రావాలి అంటూ హెచ్చరించారు.

# ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

**న్యూఢిల్లీ:** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ఎ÷-లాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ఎ÷-లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# కడప రైతుల ఇరుకారు పంట కలను సాకారం చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా రైతులకు రెండు కార్లు పంటలు పండే కలను సాకారం చేసేందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టారు ఇందులో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి మైదుకూరు నియోజకవర్గం లోని పలు సమస్యల పట్ల అలాగే అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతులకు 36 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోరగా అందుకు ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.రైతు బాంధవుడు రైతు పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ పట్టు వదల నీ విక్రమార్కుల్లా దూసుకెళు తున్నాడు అనడంలో అతిశయోక్తి లేదు.అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సందర్శన అనంతరం రెండు రోజులకే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సీఎం చంద్రబాబును కలిసి వినతి

పత్రము అందించడం నియోజకవర్గం లోని నవోదయ పాఠశాల తో పాటు పలు ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది అంతేకాకుండాఅలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తయితే కడప జిల్లాలోని కేసీ కెనాల్ కింద 92,000 ఎకరాల ఆయకట్టుకు తాగునీరు సాగునీరు అందుతుందని ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలుస్తుందిఅయితే గతంలసీఎం చంద్రబాబు మైదుకూరు వచ్చినప్పుడు రాజోలి ఆనకట్ట నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన విషయం ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేగుర్తు గుర్తు చేసినట్లు తెలుస్తోంది రాజోలు అన కట్ట పూర్తి చేయాలంటే 1300 కోట్ల రూపాయల వ్యయం కావాల్సి ఉంటుందని ఎమ్మెల్యే చెప్పినట్లు వినిపిస్తోందిరాజోలి నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారని ఆయన దృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది అయితే

రాజోలు ఆనకట్టను పూర్తి చేయడం చాలా వ్యయంతో కూడుకున్న పని అని ఆర్థికంగా భారంతో కూడిన పని కాబట్టిరాజోలుకు ప్రత్యామ్నాయంగా పరిష్కారంలో భాగంగా అలగనూరు రిజర్వాయర్ ను గుర్తించామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకున్నారు తద్వారా2.965 టిఎంసిల సామర్థ్యం గల అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వైఎస్ఆర్ కడప జిల్లాకు త్రాగు,సాగునీరును అందిస్తుందనితెలిపారన్నారు.అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటి నిల్వ చేయడానికి మాత్రమే ఉపయోగపడే ప్రాజెక్ట్ అని2019లో భారీ వర్షాల కారణంగా కట్ట తెగి తీవ్ర నష్టం వాటిల్లడంతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు మధ్యలో పూర్తిగా ఆగిపోయిందన్నారుఈ రిజర్వాయర్ మరమ్మతులు పూర్తయితే మైదుకూరు నియోజకవర్గం మరియు కడప జిల్లాలో 92 వేల ఎకరాల ఆయకట్టు ఇరుకారు పండించేందుకు అవకాశం ఉంటుందనిముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయినట్లుతెలుస్తోంది.తద్వారా రైతులకు సంవత్సరానికి ?250 కోట్ల రూపాయల లాభం వచ్చే అవకాశం ఉందన్నారునీటిపారుదల శాఖకు 36 కోట్ల రూపాయలతో మరమ్మత్తు అంచనా తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారునిధులు మంజూరు చేసి త్వరితగతిన ప్రాజెక్టు పూర్తయ్యాలా ఆదేశాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు గారిని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కోరినట్లు తెలిసింది. సానుకూలంగా స్పందించి పనులు త్వరగతిన పూర్తి అయ్యేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ గారికి నారా చంద్ర బాబు నాయుడు గారు..హామి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఒక పని అనుకుంటే ఆ పనిని పూర్తి చేసేంతవరకు కట్టు వదలని విక్రమార్కుల్లా ముందడుగు వేస్తుంటారని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తో పాటు ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్



## వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ

## ఇంటిపై తీసుకున్న రుణాన్ని తీర్చిన మంత్రి లోకేష్

## బాలకోటిరెడ్డి సతీమణికి నెల నెలా ఆర్థిక సాయం అందజేత

**అమరావతి, ఉదయం న్యూస్ జూన్ 18:**

కార్యకర్తే అధినేత అనే మాటను శిరసా వహిస్తూ ఆపదవేళ వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. గత ప్రభుత్వ పాలనలో వైసీపీ రౌడీ మూకల దాడిలో దారుణ హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి పెద్ద కొడుకులా జీవితాంతం అండగా ఉంటాననే హామీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. దివంగత వెన్నా బాలకోటిరెడ్డి ఇంటిపై తీసుకున్న రుణాన్ని మంత్రి లోకేష్ తీర్చారు. ఆయన సతీమణి వెన్నా నాగేంద్రమ్మకు నెల నెలా ఆర్థిక సాయం అందజేస్తూ ఇంటికి పెద్ద కొడుకులా అండగా నిలిచారు.

**పార్టీ కోసం కష్ట పడిన కార్యకర్తల బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్**

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాల కోటిరెడ్డి నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్ట పడి పని చేశారు. ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దీనిని ఓర్చు కోలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న బాల కోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారు. హత్యకు ఆరు నెలల ముందు కూడా కత్తులతో దాడికి తెగబడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత నెల 21వ తేదీన బాల కోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకున్న మంత్రి లోకేష్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థికంగా చాలా నష్ట పోయామని, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పార్టీ కోసం జీవితాంతం కష్ట పడిన వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి పెద్దకొడుకులా జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్ నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. ఉండవల్లి నివాసంలోనూ కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలుస్తున్నారు.

# కరెంటు అంటేనే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటేనే కరెంటు!

**ఉదయం న్యూస్ వనపర్తి**




ఖమ్మం జిల్లా కేంద్రంలోడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యుత్ విభాగంలో విప్లవాత్మక కార్యక్రమాలు ప్రారంభించారు.1912 విద్యుత్ అంబులెన్స్ సేవలు విద్యుత్ ఉద్యోగుల వైద్య శిబిరం. డిప్యూటీ సిఎం స్పీచ్ ముఖ్యాంశాలు:టిఆర్ఎస్ 10 ఏళ్లలో ఒక్క మెగావాట్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయలేదు

కొత్త విద్యుత్ ప్రాజెక్టులు ప్రారంభించిన కాంగ్రెస్.. పూర్తి చేసిన కాంగ్రెస్ వచ్చే 10 ఏళ్ల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని2029-30 నాటికి లక్ష్యం: 26,299 %వీఐ % 2034-35 నాటికి లక్ష్యం: 33,773 %వీఐ 20,000 వీఐ% గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం ఉచిత విద్యుత్ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యయం: ?13,992 కోట్లురైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ %- ?%11,500 కోట్లు 50 లక్షల పేదల గృహాలకు %- ?%2,293 కోట్లు 29,000 ప్రభుత్వ పాఠశాలలకు ?198 కోట్లు1912 విద్యుత్ అంబులెన్స్ సేవలు

మీ ఇంటి వద్దకే ట్రాన్స్ఫార్మర్, మెకానిక్, నిచ్చెన, వైర్లు తో కూడిన మొబైల్ యూనిట్ఎప్పుడైనా, ఎక్కడైనా సేవ అందుబాటులోవిద్యుత్ ఉద్యోగులకు రూ.1 కోటి ప్రమాద బీమా దేశంలోనే మొదటిసారి, ఇదొక చారిత్రక నిర్ణయం“విద్యుత్ రంగ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వమే మార్గదర్శి” అని స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి గారు, “ప్రజల సంక్షేమమే మా లక్ష్యం” అని మరోసారి గుర్తు చేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



నమ్మకద్రోహులకు పార్టీలో స్థానం లేదు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి.ఉమ్మడి పెబ్బేరు మండలం ముఖ్యనాయకులకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దిశా నిర్దేశం. నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పెబ్బేరు,శ్రీరంగాపూర్ మండలాల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని,కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని శ్రేణులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలను వివరించారు. గ్రామ,గ్రామ నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితుల అడిగి తెలుసుకొని అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. గ్రామాల నాయకులను,కార్యకర్తలను ఎన్నికల కోసం కార్యోన్ముఖులను చేయాలని ఆదేశించారు.ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలని అన్నారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మండల అధ్యక్షులు వనం.రాములు,వెంకటస్వామి, కర్రెస్వామి,రంగాపురం .కృష్ణారెడ్డి,పెద్దింటి. వెంకటేష్,దిలీప్ రెడ్డి,జగన్నాథం నాయుడు,పృథ్వీనాథ్,ఎం.రాజశేఖర్,మాధవ్ రెడ్డి,సత్యారెడ్డి,ఎల్లారెడ్డి,యాపర్ల. ఆనంద్,వడ్డే. ఈశ్వర్,గోవిందు నాయుడు,వడ్డే.రమేష్, పరమేశ్ నాయి,చిట్యాల.రాము మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మృతుడికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త కావలి శేఖర్ తండ్రి కీ” శే. కావాలి కురుమన్న అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్నికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం చిట్యాల రాము, మాజీ సర్పంచ్ కొండన్న , గ్రామ అధ్యక్షుడు అశోక్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నాన్న సరిలేరు నీకెవ్వరూ:

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నాన్న తప్పటడుగులు సరిదిద్ది బిడ్డల భవిష్యత్తు కోసంతపన పడే నిస్వార్థపు మనిషి బయటకు కోపం గా కనిపించినా, మనసులో బోలెడంత ప్రేమను దాచుకుంటాడు నాన్న.

పిల్లల భవిష్యత్తు కోసం తన వ్యక్తిగత సంతోషాన్ని త్యజించె త్యాగమూర్తి నాన్నంటే ఓ ధైర్యం. నాన్నంటే బాధ్యత. ఓ భద్రత, భరోసా.కన్న బిడ్డలే జీవితంగా బతుకుతాడు.జీవితాంతం పిల్లలను తన గుండెలపై మోస్తాడు.వాళ్ల సుఖం కోసం రక్తం చిందిస్తాడు. ఈ క్రమంలో తన అవసరాలు, ఆరోగ్యం అన్నిటినీ పక్కన పెడతాడు, తన బిడ్డలు జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతుంటే ఎంతో సంతోష పడతాడు. పిల్లలు ఏదైనా సాధిస్తే చిన్నపిల్లాడిలా సంబరపడి పోతాడు.అలాంటి నాన్నను గౌరవించుకోవాలి అనే భావనతో ఏర్పడిందే ఈ ఫాదర్స్ డే.ప్రతి ఏడాది జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డే గా జరుపు కుంటున్నాం.నాన్న లు మాత్రమే కాదు ఎంతో మంది ఒంటరి తల్లులు తమ పిల్లలకు అన్నీ తామై జీవిత గమ్యాన్ని చూపుతున్నారుపిల్లల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తు మార్గదర్శకులు అవుతున్న తల్లిదండ్రులందరికీఫాదర్స్ డే శు భాకాంక్షలు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# ఫీజులు ఏమో లక్షల రూపాయలు... వసతులు ఏమో ఆర కోర ...?

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**




## విద్యతో వ్యాపారం చేస్తున్న నారాయణ కార్పొరేట్ విద్యా సంస్థలను సీజ్ చేయాలనీ ధర్నా: ఏఐఎస్ఎఫ్

## ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న నారాయణ కార్పొరేట్ కళాశాల ప్రభుత్వానిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయలు దండుకుంటున్న నారాయణ విద్యాసంస్థలపై కన్నెత్తి చూడని జిల్లా విద్యాశాఖ అధికారులు

ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి నారాయణ విద్యాసంస్థలలో పుస్తకాల, యూనిఫాముల విక్రయిస్తూ వేల రూపాయలు వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రోజున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ కార్పొరేట్ కళాశాల ముందు ధర్నా చేపట్టడం జరిగిందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పట్టణ అధ్యక్ష కార్యదర్శులు విష్ణు, ఖాదర్, సహాయ కార్యదర్శి దస్తగిరి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలు ప్రభుత్వ విధించినటువంటి నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా విద్యను వ్యాపారం చేస్తూ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తల్లిదండ్రులను మోసం చేస్తూ ఐపీఎల్, ఎం పి ఎల్ అంటూ మాయమాటలతో తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని, ప్రభుత్వం నిబంధనలకు ప్రకారం విద్యాసంస్థల్లో ఎటువంటి పుస్తకాలు అమ్మకూడదని ప్రభుత్వం చెపుతున్న వాటిని తుంగలో తొక్కుతూ పుస్తకాలను ఒక్కో విద్యార్థికి 10 వేల నుంచి 22 వరకు పుస్తకాలను అమ్ముతున్నారని వారు తెలిపారు.ఫీజులు ఏమో లక్షల రూపాయలు తీసుకుంటూ వసతులు మాత్రం నామమాత్రంగా ఇస్తున్నారని, కనీసం ఆడపిల్లలకు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యా సంస్థల మీద చర్యలు తీసుకోమని ఆర్ ఐ ఓ అనేకసార్లు విజ్ఞప్తి చేసిన కేవలం మాటలకు పరిమితమై చర్యలు తీసుకోకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చిన ముడుపులు తీసుకుంటూ సరిపెట్టుకుంటున్నారని అన్నారు. కళాశాలకు ఆట స్థలం ఉండదు ,ఫైర్ స్టేఫ్టీ ఉండదు కనీసం బాత్రూం నీట్ గా లేకున్నా విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం ఘోరమని అన్నారు. విద్యార్థులను క్రీడల వైపు వెళ్ళకుండా యంత్రంలాగ తయారు చేస్తున్నారని మండిపడ్డారు. నారాయణ విద్యాసంస్థల విద్యా దోపిడీని అరికట్టకపోతే త్వరలోనే ఆర్ ఐ ఓ కార్యాలయం ముందు వద్ద ధర్నా కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సమీర్, బడేసాబ్,శ్రీను, సుమంత్, ఉదయ్, భార్గవ్, సాయికుమార్, వెంకటేష్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్

**ఏఈ శరత్.. సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కరీంనగర్ జిల్లా పరిషత్ ఆఫీసులో ఏసీబీ దాడులు వెహికల్ బిల్లు చెల్లింపు విషయంలో 8 వేలు డిమాండ్ చేసి తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. నగదు సీజ్ చేసి ఇద్దరినీ అరెస్ట్ చేసిన పోలీసులు.



# ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

**న్యూఢిల్లీ):** ఇరాన్ అణుమూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయం ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇరాన్ నుంచి ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. దాని అణు కార్యక్రమాన్ని దెబ్బతీసేంతవరకు ఇజ్రాయెల్ ఆగేటట్లు లేదు. తాజాగా టెహ్రాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలక పరికరమైన సెంట్రిఫ్యూజ్‌ల తయారీకేంద్రంపై ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు దాడి చేశాయి. ఆ దేశ రాజధాని సమీపంలోని ఈ కేంద్రంపై దాదాపు 50 యుద్ధ విమానాలు ఏకకాలంలో విరుచుకుపడ్డట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దీంతోపాటు చాలా ఆయుధ తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అణుబాంబుల తయారీలో సెంట్రిఫ్యూజ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. వాస్తవానికి అణుబాంబులో యురేనియం 238ను ప్రాసెస్ చేసి వెలికితీసిన యూరేనియం 235 మూలకాన్ని వినియోగిస్తారు. ఇందుకోసం సెంట్రిఫ్యూజ్ అనే పరికరాన్ని వాడతారు. యురేనియం 238 కొన్ని రసాయనిక చర్యలతో.. యురేనియం హెక్సాఎ÷-లోరైడ్ గ్యాస్‌గా మారుస్తారు. దీనిని సెంట్రిఫ్యూజులోకి పంపించి ప్రాసెస్ చేస్తారు. ఈ క్రమంలో అవి దాదాపు 50,000 ఆర్పీఎంకు పైబడిన వేగంతో తిరిగి భారంగా

ఉండే యురేనియం 238కి దూరంగా చేరతాయి. ఇక యురేనియం 235 మూలకాలన్నీ మధ్యభాగానికి చేరతాయి. ఇలా పదేపదే చేసి అణుబాంబుకు యురేనియం సేకరిస్తారు. ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే చేసిన వైమానిక దాడుల్లో ఇరాన్‌లోని అతిపెద్ద అణుకేంద్రమైన నతాంజ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిన్న రాత్రి ధ్రువీకరించింది. దీంతో ఆ సంస్థ ప్రాథమిక అంచనాలను సవరించినట్లైంది. గతంలో ఈ సంస్థ అధిపతి గ్రోసి స్పందిస్తూ.. ఈ కేంద్రం అండర్‌గ్రౌండ్ నిర్మాణాలకు పెద్దగా నష్టం లేదని పేర్కొన్నారు. కానీ, ఆ తర్వాత అంచనాలను మార్చుకోవాల్సి వచ్చింది. ఉపగ్రహాల నుంచి సేకరించిన హైరిజల్యూషన్ చిత్రాలను విశ్లేషించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు. న్యూక్లియర్ థ్రెట్ ఇనీషియేటివ్ కథనం ప్రకారం ఈ కేంద్రంలో సుమారు 50,000కు పైగా సెంట్రి ఫ్యూజ్‌లను అమర్చే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిలో 14,000కు పైగా అమర్చారు. వాటిల్లో చాలావరకు ఈ దాడిలో దెబ్బతిని ఉండొచ్చని అంచనా.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# ఈ నెల 21న జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..!

**ప్రతి కుటుంబం యోగాతో ఆరోగ్య భాగ్యాన్ని పొందండి**

**గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలి**

**ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరూ యోగాంధ్ర లో భాగస్వామ్యం కావాలి**

**జిల్లా లో 5,750 మంది శిక్షకుల ద్వారా 5.60 లక్షల మందికి శిక్షణ**

**ఇప్పటి వరకు జిల్లా లో 9 లక్షల పైగా యోగాంధ్ర యాప్ లో పేర్ల నమోదు...**

**ఈ నెల 20న అన్నిచోట్లా మాక్ డ్రిల్ నిర్వహించాలి జిల్లా కలెక్టర్**




**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సభా భవన్ లో 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈ నెల 21 న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందనన్నారు. ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ విశిష్టతను ప్రజలకు చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యత గా తీసుకొని నిర్వహించడం జరుగు తోందనన్నారు. జిల్లా లో యోగా మాసోత్సవాల్లో భాగంగా ఇది వరకే అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, పర్యాటక కేంద్రాలైన ఒంటిమిట్ట,సిద్ధవటం శిల్పారామం లలో కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఈ నెల 18న గండి కోట పర్యాటక ప్రాంతంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 5 వేల నుండి 6 వేల మందితో యోగా నిర్వహించడం జరుగు తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 5,750 మంది యోగా శిక్షకుల ద్వారా ఇప్పటివరకు 5 లక్షల 60 వేల మందికి యోగ పై శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందనన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అన్ని వర్గాల ప్రజల నుండి యోగ పై ఆసక్తి ఉన్నవారు దాదాపు తొమ్మిది లక్షల మంది వరకు వారి వారి పేర్లను యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా జూన్ 21వ తేదీన.. విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు పాల్గొననున్నారన్నారు. జిల్లా లో ఈనెల 21న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే యోగాంధ్ర కార్యక్రమాలను ఉదయం ఏడు గంటలకల్లా కచ్చితంగా ప్రారంభించి 8 గంటలలోపు పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు యోగ విశిష్టతను వివరించే యోగా గురువులచే పలు రకాల ప్రసంగాలు తదితర కార్యక్రమాలను ఉదయం 8 గంటల లోపే పూర్తి చేయాలన్నారు. ప్రతి పౌరుడు వారి ఆరోగ్య సంరక్షణకు వారి కుటుంబంతో సహా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం తో పాటు స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ట్రేడ్ అసోసియేషన్లు భాగస్వామ్యంఅయ్యేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలన్నారుజిల్లా కేంద్రం కడప నగరానికి సంబంధించి.

. ప్రధాన వేదికగా వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా నగరంలోని మున్సిపల్ మైదానం, ఆర్ట్స్ కళాశాల మైదానం, మరికొన్ని ప్రధాన రహదారుల్లో నిర్వహించాలని, అలాగే అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో, ప్రధాన పట్టణాల్లోని ప్రధాన ప్రాంతాల్లో యోగా కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. పోలీసు వారు ప్రధాన కూడలి లలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ యోగా మాసోత్సవాల్లో

భాగంగా నిర్వహించే యోగా కార్యక్రమాల్లో కార్యక్రమాల్లో అన్ని మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రత్యేకించి వైద్యశాఖ నుండి వైద్యుల నుండి ఏఎన్ఎంల వరకు అలాగే ఐసిడిఎస్, డిఆర్డీఏ, మెప్మా, శాఖల వారీగా వారి పరిధిలో ఉన్న వారితో యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులతో పాటు వారి సిబ్బంది కూడా యోగ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచే దిశగా మీడియా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడి యువకుడు ఆత్మహత్య...

**కొలిమిగుండ్ల, జూన్ 18, (ఉదయం న్యూస్)**



కొలిమిగుండ్ల మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన ఆవుల విశ్వేశ్వర్ రెడ్డి (29) అనే యువకుడు అనంతపురం జిల్లా తాడిపత్రి రైల్వే స్టేషన్ లో బుధవారం నాడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం పై పడి బోరుమని విలపించారు. మృతుడు విశ్వేశ్వర్ రెడ్డి ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడి అప్పులు చేసి తీర్చలేక దిక్కుతోచని స్థితిలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# రైతులు విత్తనం వేసేందుకు పొలాన్ని సిద్ధం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

చాగలమర్రి మండలంలోని ఆయా గ్రామాల్లో మూడు రోజులుగా మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. పొలాల్లో విత్తడం, ఇదివరకే సాగు చేసిన మొక్కజొన్న, మిరప పంటల్లో కలుపు తొలగింపు, రసాయన ఎరువులు చల్లడం వంటి పనుల్లో బిజీగా ఉన్నారు. మరికొంత మంది రైతులు విత్తనం వేసేందుకు పొలాన్ని సిద్ధం చేస్తున్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్య భాగ్యం..!!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**యోగా మన దినచర్యలో భాగం కావాలి : ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి**

**గండికోటలో ఉత్సాహవంతంగా సాగిన పర్యాటక యోగాంధ్ర కార్యక్రమం**




**కడప, (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి.**

యోగా తోనే సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుందని.. దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా.. బుధవారం పర్యాటక యోగా థీమ్ తో.. గండికోట చారిత్రక పర్యాటక క్షేత్రంలో.. జిల్లా పర్యాటక, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో 5 వేల మంది పౌరులతో యోగా గురువులు యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో.. ఎందరో మునులు, ఋషులు, యోగులు తపోనిష్ట సమయంలో.. అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. చదువులు, ఇళ్లలో పనులు, ఆఫీసుల్లో ఒత్తిళ్ల కారణంగా ఎంతో మంది అనేక శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నింటినీ జయించి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే సులభతరమైన ఆరోగ్య సూత్రం యోగా మాత్రమే అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజులో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం కోసం కేటాయించాలని కోరారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. యోగా ప్రాముఖ్యత, విశిష్టతను విస్తృతం చేస్తూ.. మే 21 నుండి జూన్ 21 వరకు రాష్ట్ర ప్రభుత్వం "యోగాంధ్ర క్యాంపెన్ -2025" ను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా మన జిల్లాలో కూడా యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు దాదాపు 6 వేల మంది యోగా ట్రైనర్లతో దాదాపు 5.70 లక్షల మంది జిల్లా పౌరులకు యోగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా దాదాపు 9 లక్షల మంది రైతులు, ఉపాది కూలీలు, వివిధ విభాగాలకు చెందిన పౌరులు, యువత, విద్యార్థులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. పర్యాటక యోగ థీమ్ లో భాగంగా ఈ రోజు అత్యంత చారిత్రాత్మక ప్రదేశం అయిన గండికోట పర్యాటక క్షేత్రంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అని, ఈ కార్యక్రమం నిర్వహణ జిల్లాకే గర్వకారణం అన్నారు. "హ్యాపీ ఆంధ్రప్రదేశ్ - హెల్తీ ఆంధ్రప్రదేశ్" అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో యోగాంధ్ర పేరుతో నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య భాగ్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని మోటివేషనల్ ప్రోగ్రామ్ గా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ యోగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ స్వీయ బాధ్యతగా స్వీకరించి.. సామాజిక సరోగ్య పరిరక్షణకు పాటు పడాలన్నారు. ప్రతి ఇంటిలోనూ ప్రతి గ్రామంలోనూ ప్రతి మండలంలోనూ ప్రాధాన్యతతో ఈ చివరి మూడు రోజులు యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ యోగాంధ్ర మాసోత్సవాల్లో నేర్చుకున్న యోగా ఆసనాలను.. ప్రతి ఒక్కరూ కుటుంబ సంబులతో కలిసి నిత్యా జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. జూన్ 21వ తేదీ వరకు జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగాసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో ఒక దిన చర్యగా అలవర్చుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు. ఈ రోజు పర్యాటక యోగా కార్యక్రమాన్ని జిల్లాలోని సుప్రసిద్ధ పర్యటక కేంద్రమైన గండికోటలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. గండికోట జిల్లాలోనే అత్యంత సుభిక్షమైన ప్రాంతం అని, ఇక్కడ ప్రవహించే పెన్నానది పుణ్యదాయకమైనదన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టానికి 2025 వ్యతిరేకంగా ఓటు వేసినందుకు, అలాగే సుప్రీంకోర్టులో కేసు వేసి నందుకు గాను అభినందనలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఈరోజు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గారిని మరియు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి గారిని కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. వక్ఫ్ సవరణ చట్టానికి 2025 వ్యతిరేకంగా ఓటు వేసినందుకు, అలాగే సుప్రీంకోర్టులో కేసు వేసి నందుకు గానులి అభినందనలులి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాల నేతలు పాల్గొనడం జరిగింది. పాల్గొన్నవారు షేక్ దస్తగిరి మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గారు,, ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్, రాష్ట్ర సమన్వయకర్త, హమీద్ గారు , ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ ఫెడరేషన్ .అధ్యక్షులు. ఇబ్రహీం గారు, ఆళ్లగడ్డ జేఏసీ నాయకులు బీరువాల భాషా గారు, మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాకీర్ గారు. మరియు మస్తాన్ గారు, అల్తాఫ్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది..

# తుగ్గలి మండల తహసిల్దార్ గా రవి బాధ్యతలు స్వీకరణ

**తహసిల్దార్ ను ఘనంగా సన్మానించిన రెవెన్యూ ఉద్యోగులు.**



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల తహసిల్దార్ గా రవి బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తుగ్గలి తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రమాదేవిను మంత్రాలయంకు బదిలీ చేయగా, మంత్రాలయంలో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రవిను తుగ్గలి తాసిల్దారుగా బదిలీ చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం రోజున తుగ్గలి మండల తహసిల్దార్ గా రవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తుగ్గలి తహసిల్దార్ కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది తహసిల్దార్ రవి ను శాలువాతో ఘనంగా సన్మానించి బొకే ను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులు విధులు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్, మండల సర్వేయర్ సుధాకర్,ఆర్ఐ వెంకట రాముడు,వీఆర్వోలు, సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ అన్నదాత సుఖీభవ నిధులను అందజేయాలి.

**ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) కడప జిల్లా గౌరవ అధ్యక్షులు గాలి చంద్ర.**




**కడప( బ్రహ్మంగారిమఠం )ఉదయం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైయస్సార్ కడప జిల్లా సమితి నాయకులు కడప నగరం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి హాల్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు, భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ జిల్లాలోని పట్టా, డి కె టి, కౌ లు రైతులందరికీ అన్నదాత సుఖీభవ 2 సంవత్సరాల ప్రభుత్వ సాగు సహాయాన్ని అందజేయాలని, కేవలం పట్టాదారు రైతులకే అన్నదాత సుఖీభవ నిధులను అందజేస్తామనడం దుర్మార్గకరమైన విషయమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ నిధులను అందజేస్తామని నిర్ణయం తీసుకోవాలని, 2014 - 2019 మధ్యకాలంలో ప్రభుత్వం చేస్తామన్న 150000 రూపాయల రుణమాఫీ చాలామంది రైతులకు కాలేదని కావున ఇప్పుడైనా ఆ రైతులకు రుణమాఫీ చేసి వారిని ఆదుకోవాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులందరికీ 90% సబ్సిడీతో పచ్చి రొట్ట విత్తనాలను, నాణ్యమైన విత్తనం వడ్లతోపాటు సాగుకు అవసరమైన విత్తనాలన్నింటిని అందించాలని, కేసీ కెనాల్, మైలవరం ప్రాజెక్టుల పరిధిలోని కాలువలు అన్నింటిని శుభ్రపరిచి చివరి ఆయకట్టుకు నీరు చేరే విధంగా సాగునీటి అధికారులు చర్యలు చేపట్టవలనని, తెలుగు గంగా, సర్వరాయ సాగర్, వామి కొండ తదితర ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పటికీ ఆయా ప్రాజెక్టుల పరిధిలోని భూములకు పంట కాలువలు లేకపోవడం వల్ల నీరు ఉండి కూడా జిల్లాలోని రైతులు కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన పంట కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టవలనని, రైతు సహాయ కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులను, పురుగుమందులను సబ్సిడీ ధరలతో రైతులకు అందించాలని, ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ నిధులను అందజేయాలని జూన్ 23 - 2025న కడప కలెక్టరేట్ దగ్గర ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సాగు సహాయం అందని రైతులతో ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కావున జూన్ 23న జరుగు

ధర్నా కార్యక్రమంలో డి కె టి పట్టాదారు, కౌ లు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. వి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు టి . రామ్మోహన్ రెడ్డి, కట్ట యానాదయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు ఈ. బాల చంద్రయ్య, పి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు బి. రామాంజనేయులు రెడ్డి, భద్రయ్య, నాయకులు పకీరప్ప, ఎన్. జనార్దన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ విడుదల

**ఉదయం న్యూస్ వనపర్తి**



జూలై 17వ తేదీ 2025 నాడు మహబూబ్నగర్ మండలం రామచంద్రపురం గ్రామంలో పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించి ఈరోజు గోడపత్రిక మరియు కరపత్రం విడుదల చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్ టిపిసిసి రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్‌లి మహబూబ్నగర్ టౌన్ నాయకులు గోనెల శ్రీనివాసులు, గణేష్ నాయి, బండి మల్లేష్ యాదవ్, రాజు, ఫోటోగ్రాఫర్ అంజి యాదవ్, హన్వాడ మండల నాయకులు మోర శ్రీనివాస్, ఆంజనేయులు, మల్లేష్, రాజు, బచ్చన్న, అంజన్న, కే రాజు, శ్రీనివాస్,మేకల శివ, పాలమూరు యాదన్న, రమేష్ కోస్గి, మహబూబ్నగర్ మండల నాయకులు వెంకట్ రాములు, వెంకటయ్య, రవి నాయక్, బండి మల్లేష్, పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థలి నాయకులు కే శివన్న రజక బాల గోపి, పద్మ నరేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్

**సంబంధించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయివ్?**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలుగు రాష్ట్రాల్లో మొత్తం వెయ్యి మంది నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఈ విచారణలో గుర్తించారు. తెలంగాణలో 650 మంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కనుగోన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్ చేసి.. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారు. అందుకు సంబంధించిన ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన చేరి వేసినట్లు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వెయ్యి మంది ఫోన్లు ట్యాపింగ్.. వెలుగులోకి సంచలన విషయాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం వెయ్యి మంది నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఈ విచారణలో గుర్తించారు. తెలంగాణలో 650 మంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కనుగోన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన




నేతలపై ప్రధానంగా ఫోకస్ చేసి ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారు. అందుకు సంబంధించిన ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన్‌కు చేరవేసినట్లు సమాచారం

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో బాధితుల నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్నారు. అందులోభాగంగా టీపీపీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణ అధికారుల ముందు హాజరయ్యారు. ఈ ట్యాపింగ్ వల్ల తాము ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నామో సిట్ అధికారులకు ఆయన వివరించారు.

ముచ్చటగా మూడోసారి అధికారాన్ని అందుకోవాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ క్రమంలో రాష్ట్రంలోని విపక్ష నేతలతోపాటు స్వపక్షంలోనే వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేతలు.. అలాగే పక్క రాష్ట్రంలో పలువురి నేతల దృష్టి సారించింది. అందులో భాగంగా వారి ఫోన్లను ట్యాప్ చేసింది. అయితే 2023 ఏడాది చివర్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది.

మరోవైపు ఈ వ్యవహారం వెలుగులోకి రాగానే ఈ ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు యూఎస్ వెళ్లిపోయారు. దీంతో ఆ అంశంలో మిగిలిన అధికారుల ప్రమేయాన్ని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఈ విధంగా వ్యవహరించామని సిట్ అధికారుల ఎదుట వారు స్పష్టం చేశారు.

దీంతో యూఎస్‌లోని ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించే ప్రయత్నం చేశారు. దాంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలతో ఆయన హైదరాబాద్ తిరిగి వచ్చి, సిట్ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సిట్ అధికారుల విచారణలో తొలుత ఆయన ప్రశ్నలను దాట వేసినట్లు సమాచారం. అనంతరం వరుసగా జరిగిన విచారణలో ఆయన నుంచి సిట్ అధికారులు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసూళ్ల దందా.?

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో యూనిఫాం కోసం 1500 వసూలు చేస్తున్న ప్రిన్సిపాల్ ఫ్రీగా ఇవ్వాల్సిన ప్రభుత్వ పాఠశాలలో డబ్బులు తీసుకొని వాళ్ల జేబులు నింపుకుంటున్నారని మండిపడుతున్న తల్లిదండ్రులు.

## నిరుపేదలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం...

**కొలిమిగుండ్ల, జూన్ 18, (ఉదయం న్యూస్):**



నంద్యాల జిల్లా సంజామల మండలంలోని గిద్దలూరు గ్రామానికి చెందిన మాదిగ అంకన్న అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందాడు. సంజామల మండల టిడిపి అధ్యక్షుడు భత్తుల వెంకట ప్రతాపరెడ్డి తన తల్లి కీర్తిశేషులు భత్తుల వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా దశదినకర్మల కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బత్తుల ప్రతాపరెడ్డి బుధవారం నాడు వారికి అందజేశారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు వెంకట ప్రతాప్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నిరుపేదలను ఆదుకోవడమే తమ లక్ష్యమని భత్తుల వెంకట ప్రతాప్ రెడ్డి అన్నారు.

# ఈనెల 18 నుండి 23 వరకు వైభవంగా ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు ఫైర్ ఆఫీస్ వెనుక వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయస్వామి దేవాలయం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 18,వ తారీకు బుధవారం నుండి 23,వ తారీకు సోమవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు వల్ల%శీ% కొండు వెంకటరమణ, అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, గౌరవ సలహాదారులు సీనియర్ అడ్వకేట్ జి, త్రివిక్రమ్ సింగ్, సెక్రటరీ గొడిశిపాటి అంకయ్య, వల్లంకొండు శివకుమార్, మెంటా వెంకట నాగేంద్ర, సల్ల గొలుసుల శ్రీనివాసులు, ఆలయ అర్చకులు నడిగట్ల వీరేశాచార్యులు తోపాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 18,వ తారీఖు బుధవారం సాయంత్రం విశ్వకేశాన ఆరాధన పుణ్యాహ వచనం రక్షాబంధనం మృత్సం గ్రహణం యాగశాల ప్రవేశం అంకురార్పణ గరుడ పట ఆదివాసము తీర్థప్రసాద వినియోగం అలాగే గురువారం ద్వజారోహణం దేవతాహ్వానము మహా కుంభ ఆరాధన చతుస్థానార్చన తీర్థప్రసాద వినియోగమని సంతాన ప్రాప్తి కొరకు గరుడ ప్రసాదం అనంతరం సాయంత్రం శేష వాహన లో స్వామివారు భక్తులకు దర్శనం కలదు, అలాగే శుక్రవారం ఉదయం చతుర్థానర్చన లక్ష్మీనారాయణ హెూమం వేద స్వస్తి సాయంత్రం హనుమాన్ వాహనం పైన భక్తులకు దర్శనం, అలాగే 21వ తారీకు శనివారం ఉదయం 9 గంటల నుండి అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం కార్యక్రమం కలదు, అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం తదుపరి సాయంత్రం గరుడవాహన సేవలో పురవీధులలో భక్తులకు స్వామివారు దర్శనం ఇవ్వనన్నారు, స్వామివారి గ్రామోత్సవం వెంబడి వల్లేరవారి పల్లెకు చెందిన శ్రీకృష్ణ కోలాటం మాస్టర్ వెంకీ వారి బృందంకి కోలాటం కలదు, ఆదివారం ఉదయం చతుర్థానర్చన లక్ష్మీ హయగ్రీవ హెూమము వేద స్వస్తి సాయంత్రం తిరుచ్చి వాహన సేవలు భక్తులకు స్వామివారి దర్శనం 23 సోమవారం ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజారోహణం, మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ మరియు వైభవంగా స్వామి వారికి పుష్పయాగం మహాదాశీర్వచనం కలదు, కావున స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామి వారి కార్యక్రమాలు తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు తెలియజేయడమైనది

## శివయ్య సన్నిధిలో అక్షరదీవెన కార్యక్రమం

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 18**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాష్ట్ర దేవదాయ శాఖ ఆదేశాల మేరకు అక్షర దీవెన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు వారికి ఈవో టీ బాపిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురు దక్షిణామూర్తి సన్నిధి వద్ద అక్షర దీవెన కార్యక్రమాల్ని బుధవారం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ స్వామినాథన్ ఆలయంలో సంప్రదాయ బద్ధంగా కలసస్థాపన జరిపారు సరస్వతి దేవి పూజలు నిర్వహించారు చిన్నారుల వద్ద పలకల్లో ఓ, న, మః, శి, వా, యః అంటూ దిద్దించారు. ఈ కార్యక్రమాన్ని గత ఏడేళ్లుగా దేవాలయంలో నిర్వహిస్తున్నారన్నారు శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున విద్యార్థులకు స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందించారు.

# కష్టపడ్డ వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుంది

**ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి**

**పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తా. నాగ సుబ్బారెడ్డి**

**నాకు పదవి ఇచ్చిన పార్టీ నాయకులకు ధన్యవాదములు**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో నిబద్ధతతో నిజాయితీతో పని చేస్తానని కాశీనాయన మండలం, సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన యువకుడు ఎలిచెర్లనాగ సుబ్బారెడ్డి తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి పదవి చేపడుతున్న ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలోపోరుమామిళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారి కి,రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గార్లకు పూలమాలలు , శాలువాలతో నాగ సుబ్బారెడ్డి తో పాటు ఇతర నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు స్పందిస్తూ, నాగ సుబ్బారెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు కావడంతో అతనికి ఈ పదవి రావడం హర్షనీయం అని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పార్టీ అధిష్టానానికి తీసుకెళ్లి తగిన పరిష్కారాలు తీసుకురావాలని సూచించారు.ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పార్టీకి విధేయంగా పనిచేసే వారికి పదవులు తప్పకుండా వస్తాయన్నారు.పదవి బాధ్యత స్వీకరించిన నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి కడప జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి గారికి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారికి శాసనసభ్యురాలు వెంకట సుధా గారికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి గారికి ఇతర నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా, విబద్ధతతో అంకితభావంతో కృషి చేస్తానని నాగ సుబ్బారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి , నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, కాశి నాయన మండలం జెడ్పిటిసి దేవసాని సత్యనారాయణ రెడ్డి, కాశి నాయన మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ పంగా గురివి రెడ్డి, పోరుమామిళ్ల మండలం జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్,పోరుమామిళ్ల మండల కన్వీనర్ సీఎం భాష, కాశి నాయనమండలం పార్టీ ఎం కృష్ణారెడ్డి , నరసింహారెడ్డి, గురువు రెడ్డి, గంటా రమణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ మనీ, వార్డు మెంబర్

తులసి సురేష్, బాబు, పెసల గణేష్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 18**




అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి పట్టణం మాజీ శాసన సభ్యులు ఎస్సీవి నాయుడు స్వగృహంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగ సాధనలో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సి వి నాయుడు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా. యోగాతో మానసిక ఆందోళన, ఒత్తిడి, దిగులు వంటివి దూరమవుతాయి. శారీరక రుగ్మతలు తొలగిపోతాయి. ప్రతి ఒక్కరి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉన్నట్లే. ప్రస్తుతం 177 దేశాలు యోగాను ఆచరిస్తుండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం.సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు మాట్లాడుతూ ఈ నెల 21 విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలి. మీడియాకి వెల్లడించారు కార్యక్రమంలో పట్టణ ప్రజలు ప్రముఖులు అధికారులు నాయకులు పాల్గొన్నారు

# యోగాంధ్ర విజయవంతం చేయాలి

**డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



యోగాంధ్ర 2025 విజయవంతం చేయాలని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు ఈనెల 21వ తేదీ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని నిపుణుల పర్యవేక్షణలో భారీ స్థాయిలో నిర్వహించాలని ఆయన కోరారు యోగ కోసం అందరికీ అనువైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని కోరారు యోగ ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని సూర్యనారాయణ రెడ్డి అన్నారు ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 21వ తేదీ విశాఖపట్నం వస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు కాగా రాష్ట్ర రాజకీయాల గురించి ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి జీరో సిట్లు వస్తాయన్నారు కేవలం ఉనికి కోసం జగన్మోహన్ రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు 2024 ఎన్నికల్లో వైసిపి పార్టీకి 11 సీట్లు మాత్రమే వచ్చాయని 2029 ఎన్నికల్లో అవి కూడా రావన్నారు కూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు అమలు చేస్తుంటే వైసిపి నాయకులకు నిద్ర రావడం లేదన్నారు ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తున్న విషయాన్ని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గుర్తు చేశారు

# హెూరాహెూరీగా సాగిన వాలీబాల్ టోర్నీ

**రాయచోటి, జూన్ 18: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలోని ం౦ా య౦ ౦ చో టి నియోజకవర్గం లోని గాలివీడు మండలంలో నాలుగు రోజులపాటు జరిగిన వాలీబాల్ టోర్నీ రసవత్తరంగా సాగింది .బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ పోటా పోటీగా సాగింది .ఈ వాలీబాల్ టోర్నీలో మండలంలోని పది జట్లు పాల్గొనగా ఫైనల్ కు గాలివీడు, నూడివీడు చేరుకున్నాయి. ఈ రెండు జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ హెూరాహెూరీగా సాగింది. చివరకు గాలివీడు జట్టు విజేతగా నిలిచింది. వాలీబాల్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేశారు.

గాలివీడు మండలం నూలివీడు గ్రామంలో యువత ఉత్సాహాన్ని పెంపొందించేందుకు వెంకట శివారెడ్డి, రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టిడిపి యువ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి ప్రైజ్ మనీ అందజేశారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థులకు రూ.10,116 బహుమతిని ప్రదానం చేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఆటగాళ్లను అభినందించిన నిశ్చల్ నాగిరెడ్డిమరింత ఉన్నత స్థాయిలో ప్రదర్శన కనబర్చాలని సూచించారు.గాలివీడు మండలం నూలివీడు గ్రామం బోరెడ్డి గారి పల్లెలో జరిగిన సూర నాగ శివ రెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికిటిడిపి యువ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సూర నాగ శివ రెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి పార్టీ తరఫున సానుభూతి తెలియజేశారు.

# ఇప్పుడు 1 షేరుకు 1 షేరు ఉచితం..

ఫైనాన్స్ సెక్టార్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ కి చెందిన బోర్డు అఫ్ డైరెక్టర్స్ తమ షేర్ హోల్డర్స్ కి 1:1 రేషియోలో



బోనస్ షేర్ల జారీకి ఆమోదం తెలుపడం జరిగింది.

స్మాల్ క్యాప్ కేటగిరి ఫైనాన్స్ సెక్టార్ కంపెనీ క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకి ఆఫర్ ప్రకటించింది. ఇటీవలే సమావేశమైన కంపెనీ బోర్డు అఫ్ డైరెక్టర్లు బోనస్ షేర్ల జారీ చేసేందుకు ఆమోదం తెలుపారు. ఒక షేరు కలిగి ఉన్న వారికి మరో షేరు ఉచితంగా అందిస్తామని తెలిపారు. మరోవైపు ఈ కంపెనీ స్టాక్ గత ఐదేళ్లలోనే హైరిటర్న్ అందించింది. ఏకంగా 1000 శాతానికిపైగా పెరిగింది. ఒక్కసారి లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.10 లక్షలకుపైగా అందించింది.

కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం 1:1 రేషియోలో బోనస్ షేర్లు అందించేందుకు కంపెనీ బోర్డు సిఫార్స్ చేసింది. దీని అర్థం రికార్డు తేదీ నాటికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల ఒక ఈక్విటీ షేరు తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్నవారికి రూ. 1 ఫేస్ వ్యాల్యూ గల మరో ఈక్విటీ షేరును బోనస్ రూపంలో ఉచితంగా జారీ చేయనున్నారు. ఇక ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించేందుకు అవసరమైన రికార్డు తేదీని త్వరలోనే ప్రకటిస్తామని కంపెనీ తమ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ తెలిపింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో క్యాపిటల్ ట్రేడ్ లింక్స్ షేరు ధర 1.98 శాతం లాభంతో రూ. 40.64 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 65.65 వద్ద ఉండగా.. కనిష్ఠ ధర రూ. 32.51 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 9 శాతం నష్టపోయింది. గత నెల రోజుల్లో ఈ షేరు 15 శాతం నష్టపోయింది. గత ఆరు నెలల్లో 6 శాతం నష్టపోయింది. గత ఏడాది కాలంలో ఈ షేరు 15 శాతం నష్టాన్ని మిగిల్చిం ది. అయితే గత ఐదేళ్లలో 1061 శాతం లాభా న్ని తమ వాటాదారులకు అందించింది. దీంతో లక్ష రూపాయల పెట్టుబడి రూ.11.61 లక్షలకు పైగా అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 261.64 కోట్లుగా ఉంది.

# నెల జీతం ఫ్రీగా పొందొచ్చు.. ఫిబ్రవరి 15 వరకే గడువు!

ఉద్యోగులకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్ఓ మరోసారి అవకాశం కల్పించింది. ఈఎల్ఐ స్కీమ్ ద్వారా నెల జీతం ఉచితంగా పొందవచ్చు. ఇందుకు యూఏఎన్ యాక్టివేషన్ గడువును మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి 15వ తేదీ వరకే అవకాశం ఉంటుంది. మరి వెంటనే మీ యూఏఎన్ యాక్టివేట్ చేసుకోండి. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలను అర్హులైన వారికి చేర్చేందుకు మరోసారి అవకాశం కల్పించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ సంబంధించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (%జుూ×%) ద్వారా కల్పిస్తోన్న ప్రోత్సాహల కోసం సదరు అర్హులైన ఉద్యోగులు తమ యూఏఎన్ యాక్టివ్‌లో ఉంచుకోవాలని కోరింది. యూఏఎన్ యాక్టివేషన్ కోసం మరో అవకాశం ఇచ్చింది. యూఏఎన్ యాక్టివేషన్ గడువును ఫిబ్రవరి 15, 2025 వరకు పొడిగించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్ ఆధార్ సీడింగ్ గడువు ఇప్పుడు ఫిబ్రవరి 15 వరకు ఉంటుంది. ఆలోపు యాక్టివేట్ చేసుకున్న వారికి ఈపీఎఫ్ఓ ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా ఆర్థిక సాయం లభిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం ప్రోత్సాహకంగా అందిస్తోంది. ఈ మేరకు గడువు పొడిగిస్తున్నట్లు ఫిబ్రవరి 2, 2025 రోజునే కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కంపెనీల యాజమాన్యాలు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. అర్హులైన వారికి ఈఎల్ఐ బెనిఫిట్స్ లభించేలా యూఏఎన్ యాక్టివేట్ చేసేందుకు కృషి




చేయాలని కోరింది.

ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని బడ్జెట్ 2024లోనే ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఇందులో రెండు కేటగిరీలో ఉంటుంది. స్కీమ్ ఏ ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల శాలరీ ఆర్థిక సాయం అందిస్తారు. స్కీమ్ బీ ద్వారా తయారీ రంగంలోని కంపెనీలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వాటికి ప్రోత్సాహకాలు ఇస్తారు. స్కీమ్ సీ ద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పిస్తారు.

అవర్ సర్వీసెస్ సెలెక్ట్ చేయాలి. ఆ తర్వాత ఫర్ ఎంప్లాయిస్ ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మెంబర్ యూఏఎన్ లేదా ఆన్‌లైన్ సర్వీసెస్ పై క్లిక్ చేయాలి. కొత్త పేజీ వస్తుంది. అందులోని ఇంపార్టెంట్ లింక్స్‌లో యాక్టివేట్ యువర్ యూఏఎన్ పై క్లిక్ చేయాలి. మీ యూఏఎన్, పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి వివరాలు ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి గెట్ ఆథరైజేషన్ పిన్ పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయాలి. ఐ అగ్రీపై క్లిక్ చేసి వాలిడేట్ ఓటీపీ అండ్ యాక్టివేట్ యూఏఎన్ పై క్లిక్ చేస్తే సరిపోతుంది.



# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్.. ఎయిర్‌టెల్‌లకు లబ్ధి..




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బ్లూచిప్ కంపెనీల్లో టాప్ ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,18,151.75 కోట్లు పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా పుంజుకోగా, టీసీఎస్, ఎస్బీఐ నష్టాలతో ముగిశాయి.

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో బ్లూచిప్ కంపెనీల్లో ఆరు కార్పొరేట్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,18,151.75 కోట్లు పెరిగింది. వాటిల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ భారీగా లబ్ధి పొందాయి. గత వారం బీఎస్ఈ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 354.23 పాయింట్లు (0.45శాతం), ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 77.8 పాయింట్లు (0.33 శాతం పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ భారీగా లబ్ధి పొందాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నష్టాలతో ముగిశాయి. టీసీఎస్, ఎస్బీఐ, హెచ్‌యూఎల్, ఐటీసీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.15 లక్షల కోట్లు కోల్పోయాయి.

హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 32,639.98 కోట్ల వృద్ధితో రూ.13,25,090.58 కోట్లకు చేరుకుంది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.31,003.44 కోట్లు పుంజుకుని రూ.9,56,205.34 కోట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ ఎం-క్యాప్ రూ.29,032.08 కోట్లు పెరిగి రూ.5,24,312.82 కోట్ల వద్ద ముగిసింది.

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.21,114.32 కోట్ల వృద్ధితో రూ.7,90,074.08 కోట్ల వద్ద స్థిర పడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.2,977.12 కోట్లు పెరిగి రూ.17,14,348.66 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.1,384.81 కోట్లు పుంజుకుని రూ.8,87,632.56 కోట్ల వద్ద ముగిసింది.

ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.39,474.45 కోట్ల పతనంతో రూ.5,39,129.60 కోట్లతో సరిపెట్టుకుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.33,704.89 కోట్లు నష్టపోయి రూ.5,55,361.14 కోట్లకు పరిమితమైంది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.25,926.02 కోట్లు కోల్పోయి రూ.6,57,789.12 కోట్ల వద్ద నిలిచింది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.16,064.31 కోట్లు నష్టపోయి రూ.14,57,854.09 కోట్ల వద్ద ముగిసింది.

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30లో టాప్-10 సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్ నిలిచాయి.

# ఖాతాల్లో దొంగసొమ్ము మార్పిడి ఇకపై కష్టమే

కృత్రిమ మేధ (ఏఐ)ని ఉత్పత్తి, టెక్నాలజీ రంగాల్లోనే కాకుండా బ్యాంకింగ్ కార్యకలాపాల్లోనూ విస్తృతంగా అమలు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణే 'మ్యూల్‌హంటర్.ఏఐ' అనే టెక్నాలజీ సాధనం. మనీ మ్యూల్ ఖాతాలను పసిగట్టడం, ఆ ఖాతాల్లోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా దీన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆవిష్కరించింది. ఈ ప్రాజెక్టులో కెనరా బ్యాంకు, బెంగళూరులోని రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌బీఐహెచ్) క్రియాశీలక పాత్ర పోషించాయి. దీనికి సంబంధించిన ప్రయోగాత్మక ప్రాజెక్టును కెనరా బ్యాంకులో నిర్వహించారు. మెరుగైన ఫలితాలు రావడంతో, దీన్ని ఇప్పుడు దాదాపు అన్ని బ్యాంకులు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 5 లక్షలకు పైగా మనీ మ్యూల్ ఖాతాలను గుర్తించి, వాటిల్లో లావాదేవీలను నిలిపివేశారు. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, కెనరా బ్యాంకు, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకుల్లో ఈ తరహా ఖాతాలను అధికంగా గుర్తించారు. ఈ ఖాతాల్లోని రూ.116 కోట్ల సొమ్మును 'ఫ్రీజ్' చేసినట్లు తెలిపారు. 'మ్యూల్‌హంటర్' తో తక్కువ సమయంలోనే మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని వివరించారు. దొంగతనాలు, మోసాలు చేసి సంపాదించిన సొమ్మును (క్రైమ్ మనీ), వేరొకరి బ్యాంకు ఖాతాల ద్వారా అధికారిక సొమ్ముగా మార్చేందుకు ప్రయత్నించడాన్నే 'మనీ మ్యూల్'గా వ్యవహరిస్తున్నారు. ఎంతోకొంత నగదు తీసుకుని, తమ బ్యాంక్ ఖాతా నిర్వహించేందుకు అపరిచిత వ్యక్తులకు అనుమతి ఇచ్చేవారినే మ్యూల్‌గా పేర్కొంటున్నారు. తమ వలకు చిక్కే ఇలాంటి బ్యాంకు ఖాతాదార్ల కోసం నేరగాళ్లు ప్రయత్నాలు చేస్తుంటారు. ఎంతో కొంత సొమ్ము వస్తుందనే ఆశతో, బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన లేని వ్యక్తులు, తమ బ్యాంకు ఖాతా వివరాలను ఈ నేరగాళ్లకు అప్పగిస్తారు. ఈ ఖాతాల్లో ఇష్టారాజ్యంగా లావాదేవీలు నిర్వహించి, ఆ తర్వాత అడ్రసు లేకుండా పోవడం నేరస్తుల నైజం. తదుపరి పోలీసుల దర్యాప్తులో సదరు బ్యాంకు ఖాతాదార్లే, తమ ఖాతాల్లో జరిగిన లావాదేవీలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. ఇటువంటి ఖాతాలను గుర్తించడం, అందులోని సొమ్మును జప్తు చేయడం ప్రధాన లక్ష్యంగా 'మ్యూల్‌హం టర్.ఏఐ' ని రూపొందించారు. దీని కోసం కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఈ ఏఐ సాధనం, ప్రత్యేక ఆల్గోరిథమ్ ఉపయోగించి బ్యాంకు ఖాతాలను జల్లెడ పడుతుంది. ఆయా ఖాతాల్లోని లావాదేవీలను విశ్లేషిస్తుంది. అనుమానా స్పద లావాదేవీలు కనిపించిన వెంటనే, ఆ ఖాతాకు 'రెడ్ ఫ్లాగ్' సూచిస్తుంది. ఖాతా 'సీజ్' అవుతుంది. తదుపరి నేరగాళ్లతో పాటు సంబంధిత ఖాతాదార్లకూ ఇబ్బందులు తప్పవు. ఈ కృత్రిమ మేధను అన్ని బ్యాంకుల్లో వినియోగి ంచాలని ఆర్‌బీఐ ఇటీవల సూచించింది. ఆ మేరకు బ్యాంకులు అప్రమత్తం అయ్యాయి. అందువల్ల మున్ముందు బ్యాంకు ఖాతాల ద్వారా 'క్రైమ్ మనీ' ని తరలించడం, వివిధ బ్యాంకులకు బదిలీ చేయడం, దాన్ని అధికారిక సొమ్ముగా మార్చడం కుదరకపోవచ్చు. దీంతోనే ఆగకుండా కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర అవసరాలకు సైతం వినియోగించడానికి ఆర్‌బీఐ, బ్యాంకులు సన్నాహాలు చేస్తున్నాయి. సైబర్ నేరగాళ్ల వలకు బ్యాంకు ఖాతాదార్లు చిక్కి నష్టపోకుండా నివారించడానికి ఫ్రీ-ఏఐ (ఫ్రేమ్‌వర్క్ ఫర్ రెస్పాన్సిబుల్ అండ్ ఎథికల్ ఎనేబుల్‌మెంట్ ఆఫ్ ఏఐ) అనే కొత్త ప్రాజెక్టును చేపట్టింది. దీని కోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటోంది.

# ముస్లింల అడ్డాలో ఆప్‌ను దెబ్బకొట్టి బీజేపీ గెలుపు

ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని మజ్లిస్ పార్టీ దెబ్బకొట్టింది. ముస్లింల అడ్డాలో ఓట్లు చీల్చడంతో అక్కడ బీజేపీ విజయం సాధించింది. ఢిల్లీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసిన మజ్లిస్.. ఏం ప్రభావం చూపకపోయినా ఓట్ల శాతాన్ని మాత్రం చీల్చింది. ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం అభ్యర్థులు పోటీ చేయగా.. ఆ స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. ఇందులో మరీ ముఖ్యంగా ముస్లిం ఓటర్లు బాగా ఉండే ముస్తాఫాబాద్ స్థానంలో ఓట్లు చీలిపోవడంతో కాషాయపార్టీ గెలుపొందింది. దేశంలోని వివిధ ఎన్నికల్లో ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్-ఏఐఎంఐఎం పోటీ చేసిన ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుంది అనే వాదన ఉంది.




ఇప్పుడు ఇదే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది. ఢిల్లీ ఎన్నికల్లో ముస్తాఫాబాద్, ఓక్లా నియోజకవర్గాల్లో ఎంఐఎం పార్టీ తమ అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే ఈ రెండు చోట్లా ఆ పార్టీ ఓటమి పాలైంది. అయితే కీలకంగా ఉన్న ముస్తాఫాబాద్ స్థానంలో ఆ పార్టీ ఆప్‌కు పడే ఓట్లను చీల్చిందని.. ఫలితంగా ఆ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించారనే వాదన బలంగా తెరపైకి వచ్చింది. అయితే ముస్తాఫాబాద్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తరఫున తాహిర్ హుస్సేన్ పోటీ చేశారు. అయితే 2020 ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా తాహిర్ హుస్సేన్ ఉన్నారు. ఈ కేసులో జైలుకు వెళ్లిన ఆయన.. ఎన్నికల వేళ.. బెయిల్‌పై బయటికి వచ్చి ప్రచారం చేశారు. ఈ నియోజకవర్గంలో ముస్తఫాబాద్ బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ ఘన విజయం సాధించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌పై 17,578 ఓట్ల తేడాతో మోహన్ సింగ్ బిస్త్ గెలిచారు. ఇక మూడో స్థానంలో నిలిచిన తాహిర్ హుస్సేన్‌కు 33,474 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలీ మెహందీకి కేవలం 11,763 ఓట్లు మాత్రమే పడ్డాయి.

ఓట్ల శాతం పరంగా చూస్తే బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్‌కు 42.36 శాతం.. ఆప్ అభ్యర్థి ఆదిల్ అహ్మద్ ఖాన్‌కు 33.62 శాతం.. ఎంఐఎం అభ్యర్థి తాహిర్ హుస్సేన్‌కు 16.64 శాతం వచ్చాయి. అయితే ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేనే గెలవకపోయినప్పటికీ ఆయనకు మంచి ఓట్లే పడ్డాయి. ఈ నియోజకవర్గంలో ఆప్‌కు పడే ముస్లిం ఓట్లు కాస్తా.. ఎంఐఎం అభ్యర్థికి పడటంతో ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థి మోహన్ సింగ్ బిస్త్ గెలిచారనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఢిల్లీ అల్లర్ల కేసులో నిందితుడిగా ఉన్న తాహిర్ హుస్సేన్ బెయిల్‌పై బయటికి వచ్చి ముస్తాఫాబాద్ ఎన్నికల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా ఈ ఎన్నికల్లో తాహిర్ హుస్సేన్ కోసం ప్రచారం చేశారు. ఇక ముస్తాఫాబాద్‌లో 2.6 లక్షల మంది ఓటర్లు ఉండగా.. అందులో 40 శాతం ముస్లింలు, 60 శాతం హిందువులు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎంఐఎం తరఫున తాహిర్ హుస్సేన్ బరిలోకి దిగడంతో ముస్లిం ఓట్లను చీల్చి బీజేపీకి లబ్ధి చేకూర్చారని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు ఎన్నికల ప్రచారంలోనే ఆరోపించాయి. 2020 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈశాన్య ఢిల్లీలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో మొత్తం 53 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 40 మంది ముస్లింలు ఉండగా..

మరో 13 మంది హిందువులు ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఆ సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా ఉన్న తాహిర్ హుస్సేన్‌పై.. అల్లర్లలో అతని పేరు తెరపైకి రావడంతో ఆప్ ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇక ఐబీ ఉద్యోగి అంకిత్ శర్మ హత్యతో పాటు పలు కేసులు కూడా తాహిర్ హుస్సేన్‌పై నమోదయ్యాయి. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం తాహిర్ హుస్సేన్‌పై 10 ఎఫ్ఐఆర్లు, ఒక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు ఉన్నాయి. అతడికి సుమారు రూ.42 లక్షల చరాస్తులు. ఆయన భార్య పేరుతో రూ.43 లక్షల విలువైన చరాస్తులు ఉన్నాయి. స్థిరాస్తుల విషయానికొస్తే ఆయనకు రూ.8.85 కోట్లు.. ఆయన భార్యకు రూ.9 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి.

# యూఎస్ఎయిడ్‌పై ట్రంప్‌నకు ఎదురుదెబ్బ



సహాయ సంస్థ 'యూఎస్ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు.

సహాయ సంస్థ యూఎస్ఎయిడ్'ను నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షుడు ట్రంప్, ఆయన స్నేహితుడు ఎలాన్ మస్క్‌లు చేపట్టిన చర్యలకు బ్రేక్ పడింది. ఈ సంస్థలో పనిచేస్తున్న వేలమంది సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగించే ప్రణాళికలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు ఆదేశించారు. విదేశాల్లో పనిచేస్తున్న యూఎస్ఎయిడ్ సంస్థ సిబ్బంది, వారి కుటుంబాలను ప్రభుత్వ ఖర్చుతో అమెరికాకు తీసుకువచ్చేందుకు 30 రోజుల పరిపాలనా పరమైన సెలవులో ఉంచడానికి సంబంధించిన ఆదేశాలనూ అడ్డుకునేందుకు యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికోల్స్ అంగీకరించారు. అధ్యక్షుడి ఆదేశాలు అమెరికా సిబ్బంది, వారి భార్యాపిల్లలను అనవసరమైన ప్రమాదంలో పడేస్తాయని, ఆర్థికంగా నష్టం చేకూరుస్తాయని ఈ సందర్భంగా న్యాయమూర్తి పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బైడెన్ ప్రభుత్వ రహస్య సమాచారాన్ని పొందే వీలును ట్రంప్ రద్దు చేశారు. బైడెన్ రహస్య సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదని, ఆయనకు రోజువారీ ప్రాతిపదికన సమాచారం నివేదించే సదుపాయాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించారు. "2021లో బైడెన్ అప్పటికి దేశ మాజీ అధ్యక్షుడినైన నాకు జాతీయ భద్రత గురించి సమాచారం అందించకుండా దేశ గూఢచార విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. నేను అదే సంప్రదాయాన్ని అనుసరిస్తున్నా" అని ట్రంప్ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# ఢిల్లీ సీఎం పదవికి ఆతిశీ రాజీనామా..



ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపించారు. ఢిల్లీలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎన్నికల్లో ఓడిపోయి.. బీజేపీ గెలిచింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా ఆతిశీ రాజీనామా చేశారు. మరోవైపు.. ఆప్ అగ్రనేతల్లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఓడిపోయినా.. ఆతిశీ మాత్రం తన నియోజకవర్గం లో విజయం సాధించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మొత్తం 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీలో ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. ఈ ఫలితాల్లో అధికార ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితం కాగా.. ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ 48 స్థానాల్లో గెలిచి.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేసింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో అధికార మార్పు జరగనుంది. ఇందుకోసం ఇప్పటివరకు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆతిశీ.. ఆదివారం రాజీనామా చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు తన రాజీనామా లేఖను.. ఆతిశీ సమర్పించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సౌరభ్ భరద్వాజ్ ఘోర ఓటమిని చవిచూశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కల్కాజీ నియోజకవర్గం నుంచి స్వల్ప తేడాతో గెలుపొందారు. ఒకానొక దశలో వెనుకంజలో ఉన్న ఆతిశీ.. చివర్లో పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై 3521 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మాట్లాడిన ఆతిశీ.. ఈ ఎన్నికల్లో ఓటమి ఆప్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. ఇక తనపై నమ్మకం ఉంచి.. తనను గెలిపించినందుకు తన నియోజకవర్గం కల్కాజీ ఓటర్లకు ఆతిశీ ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ చేస్తున్న అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని ఆతిశీ స్పష్టం చేశారు.

# బస్సును ఢీకొట్టిన ట్రక్కు.. మంటలు చెలరేగి 41 మంది సజీవ దహనం

మెక్సికో దేశంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అతి వేగంగా వచ్చిన ఓ ట్రక్కు.. బస్సును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. బస్సు తగలబడిపోయింది. ఈ ఘటనతో ఆ బస్సులోని 41 మంది కాలిబూడిదయ్యారు. వెంటనే సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది.. సంఘటనా స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలు కాలిపోవ డంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది. మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సును.. ట్రక్కు ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ట్రక్కు ఢీకొట్టడంతో బస్సులో మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే క్షణాల్లో మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి. దీంతో ఆ బస్సులో ఉన్న ప్రయాణికులు బయటకు రావడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే వారికి మంటలు అంటుకోవడంతో ఏకంగా 41 మంది ప్రయాణికులు ఆ బస్సులోనే మంటలు అంటుకుని.. సజీవ దహనం అయ్యారు. మరికొందరు గాయాలతో బయటపడి ప్రాణాలు దక్కించుకున్నారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 48 ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ట్రక్కు డ్రైవర్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడిం చారు. దక్షిణ మెక్సికోలోని కాన్కున్ నుంచి టబాస్కోకు బస్సు వెళ్తుండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మొత్తం బస్సులో 48 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా.. అందులో 38 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ప్రమాదానికి కారణం అయిన ట్రక్కు డ్రైవర్ కూడా ఈ ప్రమాదంలో చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. ట్రక్కు ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగడంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఇప్పటివరకు దాదాపు



అన్ని మృతదేహాలను వెలికితీశామని చెప్పిన అధికారు లు.. మరికొన్ని అందులోనే ఉండిపోయినట్లు వెల్లడించారు. ప్రమాదం ధాటికి బస్సు పూర్తిగా దగ్ధమైనట్లు అధికారులు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి వివరాలను సేకరించి.. వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. అయితే మృతదేహాలు మంటల్లో పూర్తిగా కాలిపోవడంతో.. వారిని గుర్తించడం కష్టంగా మారిందని చెబుతున్నారు. ఈ ఘోర ప్రమాదం పై టబాస్కో రాష్ట్రంలోని కోమల్‌కాల్కో నగర మేయర్ ఓవిడియో పెరాల్టా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాన్కున్ నుంచి టబాస్కోకు వెళ్లే బస్సు ప్రమాదానికి గురి కావడం పట్ల తీవ్రం గా చింతిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుం బాలకు సంతాపం తెలియజేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ఇక గాయపడిన వారిని హుటాహుటిన సమీపంలో ఉన్న ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ బస్సు ప్రమాద ఘటనపై సదరు బస్సు ఏజెన్సీ స్పందించింది. ప్రమాద సమయంలో బస్సు పరిమిత వేగంలోనే ప్రయాణిస్తోందని.. ప్రమాదానికి గల కారణం ఏంటి అనే దానిపై ఆరా తీస్తున్నామని వివరించింది. ఈ కేసు దర్యాప్తులో అధికారులకు పూర్తిగా సహకరిస్తామని బస్సు కంపెనీ స్పష్టం చేసింది.

# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

**సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్**

**ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు**



**అమరావతి:** గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ది కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒక నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం.

ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళ్లుగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయలు కోసం బనకచర్లపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీకి ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చామని చెప్పారు. ఆమోదం లేకుండా డీపీఆర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని, ప్రాథమిక నివేదిక ఆమోదం తెలిపాక డీపీఆర్ ఇస్తామని మంత్రి తెలిపారు. పోలవరం, బనకచర్ల అనుమతులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని మరోసారి స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీ అని విమర్శలు చేస్తున్నారని, వరద జలాలు ఉపయోగించు కోవడం తమ హక్కు అని, దిగువ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలు... నీటి అవసరాలు తీరాక మాత్రమే వరద జలాలు ఉపయోగిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేదని, ప్రతి ఏడాది 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. ఒక ఏడాది 7 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయిందన్నారు. ఇంకా వర్షాకాలం పూర్తిగా రాకుండానే సముద్రంలోకి నీరు వృథాగా పోతోందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులకు సరైన అనుమతి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తయిన ప్రాజెక్టులకే అనుమతి లేదని, ఇంకా ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతిపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టును ఆపాలన్న దురుద్దేశం తమకు లేదని... సీఎం చంద్రబాబుకు అసలే లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. సీతారాం సాగర్ లిఫ్ట్‌కు కూడా మొన్ననే అనుమతి వచ్చిందని, కానీ 75 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు.

దేవాదుల ఎత్తి పోతల పథకంతో పాటు చాలా ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారని, బీమా ఎత్తిపోతల పథకానికి కూడా సహకారం అందించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎస్సార్ఎస్పీతో పాటు అనేక ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణా ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోవాలని కాదని అన్నారు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సీఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

# కన్నప్పలో బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు

**హైకోర్టులో రిట్ పిటిషన్‌పై విచారణ**

**కేసును 27కు వాయిదా వేసిన హైకోర్టు**




అమరావతి: మంచు మోహన్ బాబు, మంచు విష్ణు నిర్మించి నటిస్తున్న కన్నప్ప సినిమాపై సనాతన ధర్మాన్ని, హిందూ దేవి దేవతలను, బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు మనోభావాలు దెబ్బతినే విధంగా చరిత్ర, పురాణాలు, వక్రీకరించి కన్నప్ప సినిమా నిర్మించారని బ్రాహ్మణ చైతన్య రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ఏపీ హైకోర్టులో రిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే వేసవి సెలవుల తరువాత హైకోర్టు మంగళవారం కన్నప్ప సినిమా కేసు ఏపీ హైకోర్టులో బెంచ్ మీదకి వచ్చింది. ఈ క్రమంలో సెంట్రల్ ఫిలిం బోర్డ్ ఆఫ్ సర్టిఫికేషన్ ముంబై తరఫున అడ్వకేట్ హాజరు కావడం జరిగింది. వారి తరపున ఉన్న అడ్వకేట్ కన్నప్ప సినిమా సెన్సార్ కాకుండా గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఎన్ని అవరోధాలు అయినా సరే ఈనెల 27న సినిమా రిలీజ్ చేస్తామని తెలియజేసిన అంశంపై పత్రికల్లో వచ్చిన వార్తలను న్యాయస్థానం ముందు ఉంచారు. వెంటనే ఫిలిం సెన్సార్ బోర్డు పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమా సెన్సార్ స్క్రూట్నీ కూడా కాకుండా, సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకుండా, హైకోర్టులో కౌంటర్ వేయకుండా సినిమా తేదీ ఎలా ప్రకటిస్తారని ప్రతివాది సెన్సార్ బోర్డ్ అడ్వకేట్ ను ప్రశ్నించారు. త్వరలో కౌంటర్ వేస్తామని సెన్సార్ బోర్డు పేర్కొంది. మిగిలిన ప్రతివాదులకు నోటీసులు అందినా ఎందుకు హాజరు కాలేదని, కౌంటర్ ఎందుకు వేయలేదని, కోర్టు, సెన్సార్ వారి అనుమతి లేకుండా సినిమా రిలీజ్ చేస్తే కోర్టు వారు చట్ట ప్రకారం ఏం చేయాలో అదే చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈనెల 27వ తేదీకి కన్నప్ప కేసును వాయిదా వేశారు. అదే రోజున ప్రపంచవ్యాప్తంగా కన్నప్ప సినిమా రిలీజ్ కానున్నట్టు ప్రకటించడం గమనార్హం.

# ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టుల అణచివేత

**పాక్ దుర్నీతిని ప్రపంచదేశాలకు వివరించాం**

**భారత్ చర్యలను సమర్థించిన పలు దేశాలు**

**దౌత్యపరమైన విజయం సాధించామన్న ఎంపి మాధుం**

అంబేద్కర్ కోనసీమ: ఆపరేషన్ సిందూర్‌ని ప్రారంభించి టెర్రరిజం అణచివేతకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, యునైటెడ్ దేశాలను సందర్శించారు. ఈ బృందంలో ఎంపీ హరీష్ బాలయోగి కూడా ఉన్నారు. ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత మీడియాతో ఆయన మాట్లాడారు. ఐదు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపినట్లు వెల్లడించారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాలు ఇండియాకు మద్దతిచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఆ దేశాల ప్రతినిధులకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ ధన్యవాదాలు తెలిపారు. మే 24వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు వివిధ దేశాల్లో తాము పర్యటించామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ వెల్లడించారు. యునైటెడ్ నేషన్స్ పర్యటన అనంతరం ఇండియాకు చేరుకున్నామని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడదామని ఆయా దేశాలకు తాము వివరించామని అన్నారు. పాకిస్థాన్ మిలటరీ బేస్ క్యాంప్‌నకు ఇబ్బంది లేకుండా టెర్రరిస్టులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని భారత బలగాలు దాడులు చేశాయని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈ పర్యటన చేశామని చెప్పారు. న్యూయార్క్ 9/11 టెర్రరిస్ట్ దాడులను జ్ఞాపకం చేసుకుని, టెర్రరిజాన్ని అంతం చేయాలనే విషయాన్ని ఆయా దేశాల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశామని అన్నారు. తాము పర్యటించిన ప్రతి దేశంలో భారతదేశానికి మద్దతు లభించిందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ గుర్తుచేశారు. ÷రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాల ప్రతినిధులకు భారతదేశం అండగా ఉంటుందని చెప్పామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. యుద్ధం పరిష్కారం కాదు కానీ టెర్రరిజం అంతం చేసే ప్రణాళికలకు అందరూ సహకరిస్తున్నారని అన్నారు. భార్య బిడ్డల ముందు పహల్గామ్‌లో భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపడం నీచమైన చర్య అని... దీనినే ప్రపంచ దేశాలకు తెలియజేశామని చెప్పారు. ఇండియాతో కలసి రావటానికి ప్రపంచ దేశాలు మొగ్గు చూపాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. పాకిస్థాన్ చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలకు తెలియజేశామని... వాస్తవాలను అందరూ గ్రహించారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సామాన్యులకు, పౌరులకు ఎలాంటి హాని జరగలేదని గుర్తుచేశారు. పక్క ప్రణాళికతో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశామని పేర్కొన్నారు.

ఈ అవకాశం తనకు కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై ఫీవర్

## పలకరింపులతో హల్‌చల్



**నిజామాబాద్:** బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవిప్రకటించి చిత్తుశుద్ధి చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్‌ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయ తీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. పెళ్లిళ్లు, పేరంటాల సందర్భంగా

గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి. ఇకపోతే జిల్లాలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లా పరిధిలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ సెగ్మెంట్‌లోని కొన్ని మండలాలున్నాయి.

# కుప్పంలో ఓ మహిళ పట్ల అమానుషం

**కుప్పంలో ఓ మహిళ పట్ల అమానుషం**

**బాకీ వసూలు కోసం చెట్టుకు కట్టేసి హింస**

**ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం**

**వెంటనే చర్యలకు ఎస్పీకి ఆదేశం**

**అమరావతి**: అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. స్వయంగా సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలోనే ఈ ఘటన జరిగింది. దీనిపై వచ్చిన కథనాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సీఎం ఆదేశించారు. అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. మహిళను మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులు చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించారు. ఈ ఘటనపై మంగళవారం ఓ దినపత్రికలో రావడంతో ఈ విషయంపై జిల్లా ఎస్పీతో సీఎం మాట్లాడారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ తెలియజేశారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా పోలీసులు చూడాలన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని, వారి వివరాలను జిల్లా అధికారులకు అందజేయాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే బాధితులకు ఎందుకు అప్పులు అయ్యాయి అనే విషయాన్ని సేకరించి సీఎం పేషీకి పంపించాలని ఆదేశాలిచ్చారు. ఈ విషయంపై చిత్తూరు జిల్లా కలెక్టర్‌తోనూ సీఎం మాట్లాడి.. ఘటన వివరాలు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా.. కుప్పం మండలం నారాయణపురానికి చెందిన మునికన్నప్ప దగ్గర అదే గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప మూడేళ్ల క్రితం రూ.80 వేలు అప్పు తీసుకున్నాడు. అయితే అప్పు తీర్చలేక తిమ్మరాయప్ప తన భార్య, పిల్లలను గ్రామంలోనే వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో చేసేదేమీ లేక భార్య శిరీష కూలీ పనులు చేస్తూ పిల్లలను పోషించుకుంటూ అప్పులు తీరుస్తోంది. అయితే సకాలంలో అప్పు చెల్లించలేదని మహిళ పట్ల మునికన్నప్ప, అతని కుటుంబసభ్యులు దారుణంగా వ్యవహరించారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. విషయం తెలిసిన పోలీసులు మునికన్నప్ప, అతడి కుటుంబసభ్యులపై కేసు నమోదు చేశారు. అప్పు తీర్చలేదని కుప్పంలో ఓ మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేయడం అమానుషమని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. సభ్య సమాజం తల దించుకొనే దుశ్చర్య ఇది అంటూ వ్యాఖ్యలు చేశారు. కన్న కొడుకు ముందే తల్లికి జరిగిన ఘోర అవమానమన్నారు. సాటి మహిళగా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇలాంటి అమానవీయ ఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూడాలని.. ఆ మహిళకు జరిగిన అవమానానికి బాధ్యత వహించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.

# బెట్టింగ్ అప్పులతో చనిపోయిన వ్యక్తికి పరామర్శలా?

**కూటమి ప్రభుత్వానికి సంబంధం ఏమిటి**


**జగన్ తీరుపై ధూళిపాళ్ల మండిపాటు**



అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పొన్నూరు ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వల్లే బెట్టింగ్‌లో పాల్గొని కోట్లాది రూపాయలు కోల్పోయిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుని చనిపోతే తమ ప్రభుత్వానికి సంబంధమేంటనీ ప్రశ్నించారు. మంగళవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మీడియాతో మాట్లాడారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన ఈ ఘటనకు ప్రభుత్వ వేధింపులు ఎలా కారణమవుతాయని నిలదీశారు. సత్తెనపల్లి పర్యటన దేనికోసమో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. నటనలో జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. జగన్ ప్రజల మీద ఇంకా దండయాత్ర చేస్తూనే ఉన్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. జగన్ తెరలేపిన రాజకీయ శవయాత్రకు తొలి ముద్దాయి ఆయనే అని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్, జగన్ అసత్యాలు ప్రేరేపించటం వల్లే నాగమల్లేశ్వరరావు కోట్లాది రూపాయలు బెట్టింగ్‌కు పాల్పడ్డారని చెప్పారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓట్లు వేయలేదనే అక్కసు, కోపం ప్రజలపై జగన్ వెళ్లగక్కుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఇకనైనా తన పద్ధతి మార్చుకోకుంటే తాము ఇంకా నష్టపోతామని వైసీపీ నేతలు గ్రహించాలని అన్నారు. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే కూటమి ప్రభుత్వం అసాంఘిక శక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని కోరారు. వైసీపీని ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా జగన్ తన అరాచకత్వం ఇంకా వీడటం లేదని మండిపడ్డారు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్. మహిళలు ఓట్లు వేయలేదని, ప్రజలు తనకు ప్రతిపక్ష హోదా కల్పించలేదనే అక్కసుతోనే జగన్ వ్యవహరిస్తున్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. నేరప్రవర్తన ఉన్నవారిని జగన్ ప్రోత్సహిస్తున్నారని ÷ర్ అయ్యారు. జగన్ తన హయాంలో ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని నడిపారని ఆరోపించారు. జగన్ తన తీరుని ప్రశ్నించినా, పోరాడినా, విభేదించినా అక్రమ కేసులు బనాయించటంతో పాటు ప్రాణాలు హరించేలా వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిన జగన్ కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటం దేనికి నిదర్శనమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# అహ్మదబాద్-లండన్ విమానంలో సాంకేతికి సమస్యలు

**అత్యసవరంగా అండన్ విమానం నిలిపివేత**





న్యూఢిల్లీ: దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం ఇటీవల లండన్ వెళు ్తండగా అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఘటన మరవకముందే.. మరిన్ని విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడటం కలవరపెడుతోంది. తాజాగా అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన మరో విమానంలోనూ సాంకేతిక సమస్య ఎదురైంది. టేకాఫ్‌కు ముందే సమస్యను గుర్తించడంతో ఈ సర్వీసును రద్దు చేశారు.

ఎయిరిండియా ఏఐ-159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం మంగళవారం మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరాల్సి ఉంది. ఈ క్రమంలోనే విమానంలో తనిఖీలు చేస్తుండగా.. సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో టేకాఫ్ నిలిపివేసి సర్వీసును రద్దు చేశారు. గత వారం నాటి విమాన ప్రమాదం తర్వాత లండన్‌కు వెళ్లాల్సిన తొలి షెడ్యూల్డ్ విమానం ఇదే కావడం గమనార్హం. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఏఐ 171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం క్షణాల వ్యవధిలోనే కుప్పకూలి దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒకేఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక విమానం నివాస సముదాయంపై పడటంతో మరో 33 మంది మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ఏఐ171 ÷÷-లట్ నంబర్‌ను ఎయిరిండియా పక్కనబెట్టింది. దాని స్థానంలో ఏఐ 159 నంబరును వినియోగించింది. ఇప్పుడదే సిరీస్ విమానంలో సాంకేతిక సమస్య ఎదురైంది. మరోవైపు, ఈ ఘటన తర్వాత పలు ఎయిరిండియా విమానాల్లో సాంకేతిక లోపాలు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ముంబయి వెళ్తున్న ఏఐ 180 విమానంలో సమస్య రావడంతో దాన్ని కోల్‌కతాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులను దించేసి తనిఖీలు చేపట్టారు.

# కర్నాటకలో థగ్ లైఫ్ విడుదలకు లైన్ క్లియర్

## అడ్డుకోవడం సరికాదంటూ సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ: 'థగ్ లైఫ్' చిత్ర బృందానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కమల్‌హాసన్ నటించిన ఈ సినిమా కర్ణాటకలోనూ విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వల్ల ఆ సినిమాను నిలిపివేయాలంటూ బెదిరించిన సంఘాలను సుప్రీం హెచ్చరించింది. అలాంటి బెదిరింపులు చట్టబద్ధం కాదన్న అత్యున్నత న్యాయస్థానం.. థియేటర్‌లలో ఏది ప్రదర్శించాలో నిర్ణయించే అధికారం ఆ సంఘాలకు లేదని స్పష్టంచేసింది. ఎవరైనా ఒక ప్రకటన చేసినప్పుడు దాన్ని మరో కామెంట్‌తో ప్రతిఘటించే స్వేచ్ఛ ఉంది కానీ.. థియేటర్‌లు తగలబెడతామని బెదిరించే అధికారం ఎవరికీ ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కర్ణాటక ప్రజలు కమల్‌హాసన్‌తో విభేదించే స్వేచ్ఛను కలిగిఉన్నారని.. అదే సమయంలో ప్రాథమిక హక్కులను కూడా కాపాడాలని కోర్టు పేర్కొంది. ఒక సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత దాన్ని విడుదల చేయాల్సిందేనని సుప్రీం ఆదేశించింది. దాన్ని చూడాలా, వద్దా అనే అధికారం పూర్తిగా ప్రజలకు ఉంటుందని.. బెదిరింపుల ఆధారంగా సినిమాను ఆపకూడదని స్పష్టంచేసింది.చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు నుంచి తనకు బదిలీ చేసుకున్న సుప్రీంకోర్టు.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందనను తెలియ జేయాలని ఆదేశించింది. ఈ విషయంలో నటుడు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.



# ఢీ సీక్వెల్‌కు నేను రేఢీ




తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు. 'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్ని స్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను' అని మంచు విష్ణు తెలిపారు.శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌లలో ఒకటిగా నిలిచింది. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు.

ప్రస్తుతం తాను 'కన్నప్ప' ప్రచారంలో బిజీగా ఉన్నట్లు చెప్పిన విష్ణు.. వేరే సినిమాలు ప్లాన్ చేయడం లేదని వెల్లడించారు. అయితే, 1947 నేపథ్యంలో సాగే పీరియాడిక్ సినిమా చేయాలని తనకు ఎప్పటినుంచో ఆలోచన ఉందన్నారు. ఆ ఆలోచనను నిజం చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. గతేడాది విడుదలై హిట్‌ను సొంతం చేసుకున్న ఫహద్ ఫాజిల్ 'ఆవేశం' సినిమా తెలుగు రీమేక్ చేయాలని అనుకున్నట్లు మంచు విష్ణు చెప్పారు. అయితే, అప్పటికే ఆ సినిమా రైట్స్ మరొకరు సొంతం చేసుకున్నారని అన్నారు.

# కుబేరతో అలరించనున్న ధనుష్..రష్మిక





ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు నటుడు ధనుష్. సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి హాలీవుడ్ హీరోల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'కుబేర' జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మ్యాష్‌అప్ వీడియోను ప్రదర్శించారు. అది చూసిన అభిమానులు గూస్‌బంప్స్ వచ్చేలా ఉందంటూ అభిప్రాయపడుతున్నారు. తాను హాలీవుడ్ సినిమాలో నటిస్తానని చెబితే ప్రజలు నవ్వేవారని ధనుష్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇకపోతే ఇదే సినిమాలో రష్మిక నటించారు. నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు రష్మిక. 'కుబేర'తో జూన్ 20 నుంచి సందడి చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మ్యాష్‌అప్ వీడియో ప్రస్తుతం అందరినీ ఆకట్టు కుంటోంది. ఇందులో ఆమెపై ఇండస్ట్రీలో అగ్ర హీరోలు ప్రశంసలు కురిపించడం చూపించారు.. అలాగే తాను కెరీర్ ప్రారంభంలో ఓ ఆడిషన్ ఇస్తే రిజెక్ట్ చేశారంటూ రష్మిక ఓ ఇంటర్వ్యూలో పంచుకున్న వీడియోను ప్లే చేశారు.

# రెట్రో సీరిస్ వర్షన్ విడుదలకు యోచన




తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన సూపర్ హిట్ చిత్రం రెట్రో. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తెలుగులో మిశ్రమ స్పందనలను అందుకోగా.. తమిళంలో మాత్రం సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు. నాలుగు నెలల్లో 'రెట్రో' సిరీస్ వెర్షన్ విడుదల చేయాలని తాను ఆలోచిస్తున్నట్లు సుబ్బరాజు ప్రకటించారు. ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌లో కేవలం తొలగించిన సన్నివేశాలు మాత్రమే కాకుండా, అనేక భావోద్వేగపూరిత సన్నివేశాలు మరింత వివరంగా ఉండేలా ప్లాన్ వేస్తున్నానని ఆయన తెలిపారు. అయితే, ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ సుముఖంగా లేదని, అందుకే వారితో చర్చలు జరుపుతున్నానని సుబ్బరాజు పేర్కొన్నారు. 'రెట్రో'ను కొన్ని ఎపిసోడ్‌లుగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని, ఒక్కో ఎపిసోడ్ సుమారు 40 నిమిషాలు ఉండేలా చూస్తున్నానని చెప్పారు. హాస్యం, ప్రేమ, యాక్షన్ వంటి అంశాలను ఒక్కో ఎపిసోడ్‌లో హైలైట్ చేయాలనేది తన ఆలోచన అని సుబ్బరాజు వెల్లడించారు.

# టీమ్‌లో చేరిన సంయుక్త



విజయ్‌సేతుపతి, పూరి సిసిమావిజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటి సంయుక్త జాయిన్ అయినట్లు తెలుపుతూ టీమ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆమె నడకలో హుందాతనం.. కళ్లల్లో ఆగ్రహం.. అంటూ సంయుక్తకు స్వాగతం పలుకుతూ ఆమెతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమాలో సీనియర్ నటి టబు భాగమైన విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు మొన్నటివరకూ వార్తలు వచ్చాయి. తాజాగా 'భిక్షాందేహి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఆయన గత చిత్రాలు 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక సంయుక్త వరుస ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శీను దర్శకత్వంలో రానున్న 'అఖండ 2'లోనూ ఆమె భాగమయ్యారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,